www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
28.01.2024
సంపుటి:2 సంచిక:100

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక


..మిగతా 3 లో

## ప్రాపర్టీ షో వచ్చేను...'మోకా' దొరికెను

క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోకు సన్నాహాలు

మార్కెట్ స్థితిగతులకు అనుగుణంగా రియల్ ప్రదర్శన



గవర్నర్ కోటాలో ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ ఎం. కోదండరాం, అమీర్ అలీఖాన్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సెక్రటేరియట్‌లో శనివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఇద్దరు ఎమ్మెల్సీ పేర్లను గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆమోదించారు. మధ్యాహ్నం గవర్నర్ కోటాలో వారిద్దరిని ఎమ్మెల్సీలుగా ప్రకటిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కోదండరాం తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. ఉద్యమం సమయంలో జేఏసీ చైర్మన్‌గా రాజకీయ పార్టీలను ఆయన ఏకతాటిపైకి తీసుకు వచ్చారు.

– విశాల భారతి, స్టేట్‌బ్యూరో



# త్వరలో రాష్ట్రంలో కుల గణన

- నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్
- గురుకులాలకు సొంత బిల్డింగ్స్‌కు స్థలాల గుర్తింపు
- గ్రీన్ ఛానల్ ద్వారా డైట్, కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపు
- విదేశాలకు వెళ్లే స్టూడెంట్లకు మరింత ప్రయోజనం
- 'తులం బంగారం' కోసం అంచనా బడ్జెట్ రూపొందించండి
- సంక్షేమ శాఖల సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

త్వరలోనే రాష్ట్రంలో కుల గణన చేపడుతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం.. తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కుల గణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శనివారం సెక్రటేరియట్‌లో బీసీ, మైనారిటీ, ఎస్టీ వెల్ఫేర్‌విభాగాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల స్కూళ్లకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని సూచించారు. వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ప్రపోజల్స్‌రెడీ చేయాలని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో అంచనా వేసి బడ్జెట్ ప్రపోజల్స్‌సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న స్టూడెంట్లకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ చార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని సూచించారు. మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్ సీస్ స్కాలర్ షిప్ స్కీమ్ ను మరింత సమర్థంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పుడున్న దాని కంటే ఎక్కువ మంది అర్హులైన విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలని అన్నారు. విదేశాల్లో ఉన్న యూనివర్సిటీల ర్యాంకింగ్ ల ఆధారంగా టాప్ యూనివర్సిటీలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలన్నారు. వాటిలో చదివేందుకు వెళ్లే స్టూడెంట్లకు ఈ స్కీమ్ లో మొదటి ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

**ఇంటిగ్రేటెడ్ఎడ్యుకేషన్‌హబ్‌ఏర్పాటు..**

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా

..మిగతా 2 లో




# మూసీ సుందరీకరణకు బిల్డర్లు సహకరించాలి

- అందరి సహకారంతో అభివృద్ధి పథంలో తెలంగాణ
- హైదరాబాద్ మెగా మాస్టర్ ప్లాన్-2050తో భాగస్వాములవ్వాలి
- 'ఆలిండియా బిల్డర్స్ కన్వెన్షన్' లో సీఎం రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో



కేసీఆర్ షురూ చేసిన ప్రాజెక్టులు..

# కట్టుడు పూర్తికాకముందే కూలుతున్నయ్

- ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎద్దేవా
- రూ. 134. 5 కోట్ల ఫండ్స్‌తో 'నల్గొండ' లో శంకుస్థాపనలు
- యువతకు ఉపాధి కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కేసీఆర్ ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టులు కట్టుడు పూర్తికాకముందే కూలిపోతున్నాయని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నాణ్యత కన్నా కమీషన్లపైనే ఫోకస్‌చేసిందని, అందువల్లే ఒక్క ప్రాజెక్టు కూడా నాణ్యతతో నిర్మించలేదని, ప్రజాధనాన్ని వృథా చేసిన ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్‌ప్రభుత్వానికి నీతులు చెప్పడం ఏమిటని ఆయన ఫైర్‌అయ్యారు. నాగార్జున సాగర్ లో నీళ్లు లేకపోవడం, శ్రీశైలం సొరంగ మార్గం ద్వారానే నీటి కోసం వైఎస్‌ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.1500 కోట్లు శాంక్షన్‌చేసి పనులు మొదలు పెట్టారని, నాటి నుంచి పనులు అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. మూడేండ్లలో సొరంగ మార్గం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని కోమటిరెడ్డి తెలిపారు. ఏఎంఆర్పీ ద్వారా తాగునీరు సరిగా అందడం లేదని, మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు రూ. 510 కోట్లతో రూ. 310 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల పనులు నెలలోపు టెండర్ పిలిచి మొదలు పెడతామని తెలిపారు.

శనివారం నల్గొండ జిల్లాలోని ముషంపల్లిలో రూ. 99.80 కోట్ల నిధులతో నల్గొండ, ముషంపల్లి, ధర్మాపురం, కన్నెకల్, తిప్పర్తి రోడ్డు విస్తరణ, రిపేర్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.. ముషంపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో మాట్లాడారు. పాఠశాలలో ఇప్పటికీ కనీసం స్వచ్ఛమైన తాగునీరు అందించని

..మిగతా 2 లో

# జగన్ పార్టీలో వైఎస్ఆర్ లేరు

- ఉన్నది ఆ ముగ్గురే
- వై అంటే వైవీ సుబ్బారెడ్డి అని... ఎస్ అంటే సాయిరెడ్డి... ఆర్ అంటే రామకృష్ణా రెడ్డి
- పీసీసీ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు

..మిగతా 2 లో





# కాంగ్రెస్, బీజేపీది ఫెవికాల్ బంధం

- హైదరాబాద్ లో ఎగిరేది బీఆర్ఎస్ జెండాయే
- బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కాంగ్రెస్ ప్రయత్నం
- గవర్నర్ ది ద్వంద్వ నీతి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్, బీజేపీది ఫెవికాల్ బంధం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే బీజేపీకి ఓటు వేసినట్లే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బీజేపీ మంచి అవగాహనతో కలిసి పని చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆదానీని తిట్టి.... అధికారంలోకి రాగానే దావోస్ వెళ్లి ఒప్పందాలు చేసుకొని వచ్చారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు లబ్ధి చేకూర్చేలా బీజేపీ పనిచేసిందని విమర్శించారు. బీజేపీ ప్రతినిధిగా ఉన్న గవర్నర్ కూడా బీఆర్ఎస్ ప్రతిపాదించిన నామినేటెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు రాజకీయ నేపథ్యం ఉందని తిరస్కరించారని.. కానీ రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కోదండరామ్‌ను మాత్రం నామినేట్ చేశారని తెలిపారు.

**ఇండియా కూటమిలో చివరకు మిగిలేది రాహుల్ ఒక్కరే**

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రా అని తిరుగుతుంటే.... కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు రాహుల్ ఛోడో అని వదిలి వెళుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అహంకారం

..మిగతా 2 లో

# హైదరాబాద్ అభివృద్ధిపై ఫోకస్ పెట్టండి

- 80 శాతం రెవెన్యూ ఈ నగరం నుంచే..
- హైదరాబాద్ లో కార్మికులు ఎందుకు ధర్నా చేస్తున్నారు?
- కేంద్రం ఎంతో అభివృద్ధి చేస్తోంది .. రాష్ట్రం సహకరించాలి
- హెచ్ ఎండీఏ అధికారుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రజలకు మేలు చేసేలా, హైదరాబాద్ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. బేగంపేట్ హోటల్ హరిత ప్లాజాలో అభివృద్ధి కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. దిశ కమిటీ చైర్మన్ హోదాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం సుదీర్ఘంగా నాలుగు గంటల పాటు కొనసాగింది. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, దిశ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో మాదిరిగానే శనివారం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ కమిటీ) సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, విద్యుత్ సంబంధిత

..మిగతా 2 లో



# త్వరలో రాష్ట్రంలో కుల గణన

**మొదటిపేజీ తరువాయి**

కాకుండా ఇంటిగ్రేటేడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటేడ్ హబ్ నిర్మించే ప్రపోజల్స్ సిద్ధం చేయాలని అన్నారు. దీంతో స్కూళ్ల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ కూడా మరింత మెరుగ్గా చేసే వీలుంటుందని అన్నారు. ఎక్కువ మంది స్టూడెంట్లు ఒకే ప్రాంగణంలో చదువుకోవడం ద్వారా వారిలో ప్రతిభ, పోటీ తత్వం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్ ల నిర్మాణానికి సరిపడే స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో వీలు కాకుంటే ఆల్టర్నేట్ గా అదే సెగ్మెంట్లో మరో పట్టణం లేదా మండల కేంద్రాలను ఎంచుకోవాలని సూచించారు. ఇప్పటికే 20 ఎకరాలకు పైగా విస్తీర్ణమున్న స్కూల్ ప్రాంగణాల్లో మిగతా భవనాలు నిర్మించి హబ్ గా తీర్చిదిద్దే అవకాశాలుంటే పరిశీలించాలని చెప్పారు. ఎడ్యుకేషన్ హబ్ ల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థల, కంపెనీల సహకారం తీసుకోవాలని సీఎం అన్నారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్ ను సమీకరించాలని, ముందుకు వచ్చే దాతల నుంచి విరాళాలు స్వీకరించి ఈ భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు ఇచ్చే దుప్పట్లు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, పుస్తకాలకు కూడా సీఎస్ఆర్ ద్వారా నిధులు సమీకరించాలని సూచించారు.

**తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్**

కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్ ను రూపొందించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పుడున్న బీసీ స్టడీ సర్కిళ్లను ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం యూనిట్ గా ఏర్పాటు చేసే అంశంపై స్టడీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.





# మూసీ సుందరీకరణకు బిల్డర్లు సహకరించాలి

- అందరి సహకారంతో అభివృద్ధి పథంలో తెలంగాణ
- హైదరాబాద్ మెగా మాస్టర్ ప్లాన్–2050తో భాగస్వాములవ్వాలి
- 'ఆలిండియా బిల్డర్స్ కన్వెన్షన్' లో సీఎం రేవంత్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ సుందరీకరణకు బిల్డర్లు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హైటెక్స్ వేదికగా ఆలిండియా బిల్డర్స్ కన్వెన్షన్‌ను సీఎంతోపాటు మంత్రులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిల్డర్లు ఆర్థికంగా బలపడాల్సిన అవసరం ఉందన్నారు. అందరి సహకారంతోనే అధికారంలోకి వచ్చామని, సమస్యలు రాకుండా చూసినప్పుడే మంచి పాలన సాగుతుందనడానికి నిదర్శనం అన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న బిల్డర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా



రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో గొలుసుకట్టు చెరువులను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, హైదరాబాద్ నగరాన్ని లేక్ సిటీగా తీర్చిదిద్దామన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ పేరుతో సమగ్రమైన అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామన్నారు. దేశంలోని 5 మెట్రోపాలిటన్ నగరాల్లో హైదరాబాద్ ఒకటన్నారు. హైదరాబాద్ మెగా మాస్టర్ ప్లాన్ 2050లో కాంట్రాక్టర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ఎంతో చరిత్ర ఉన్న బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మూసీ సుందరీకరణలోనూ భాగస్వామ్యం కావాలని, కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుంచి సహకారం అందుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతమైన పాలమూరు నుంచి తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిని అయ్యానన్నారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ఉన్న బిల్డర్స్ సదస్సుకు హాజరు కాగా, మూడు రోజుల పాటు జరగనుంది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం హడావుడిగా కట్టిందనందుకే డ్యాములకు ముప్పు పొంచి ఉందన్నారు. గత 20 ఏండ్లుగాపాత అగ్రిమెంటులే కొనసాగుతున్నాయని, ధనిక రాష్ట్రాన్ని పేదరికంలో పడేసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేతులు దులుపుకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఆలిండియా బిల్డర్స్ కన్వెన్షన్ హైదరాబాద్ లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును సక్సెస్ ఫుల్ గా చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు విషయంలో విఫలమైందనీ, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టర్లు, బిల్డర్లు ఒక వేదికలో కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దశాబ్ధ కాలంగా తెలంగాణలో అందుబాటులోని లేని ప్రభుత్వం ఉండేదనీ, తమ ప్రభుత్వం హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. కాంట్రాక్టర్ల ప్రతిపాదనలపై ఆలోచన చేస్తామని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు.



# హైదరాబాద్ అభివృద్ధిపై ఫోకస్ పెట్టండి

**మొదటిపేజీ తరువాయి**

సమస్యల గురించి చర్చించడం జరిగింది. దిశా కమిటీ చైర్మన్‌గా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతో పాటు ప్రజా సమస్యలు, కీలకాంశాలపై చర్చించానని తెలిపారు. హైదరాబాద్ నుంచి తెలంగాణకు 80 శాతం రెవెన్యూ వస్తోంది. ప్రతిరోజు సుమారు 10 లక్షల మంది హైదరాబాద్‌కు రాకపోకలు జరుపుతుంటారు. హైదరాబాద్ నగర ప్రజల కోసం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయి. కార్మికులు ధర్నాలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం డ్రైనేజీ సమస్యలతో పాటు డ్రింకింగ్ వాటర్ సదుపాయం కల్పించాలి. హైదరాబాద్‌లోని అంగన్వాడీలు, పాఠశాలలు, హాస్టల్స్ కిరాయి బిల్డింగుల్లో కొనసాగుతున్నాయి. పేద పిల్లలు చదువు కోసం సదుపాయాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం లేదు. కేంద్ర ప్రభుత్వం 29 మైనారిటీలకు సంబంధించి స్కూళ్లకు నిధులు విడుదల చేసింది. మైనారిటీ, మెజారిటీ అనే తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోంది. రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో కేంద్ర ప్రభుత్వం రూ. 715 కోట్లతో అభివృద్ధి చేస్తోంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణలో సహకారం అందించడం లేదు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పార్కింగ్‌తో పాటు ప్రయాణికులకు సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నాంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ మూడు టర్మినల్స్‌కు అదనంగా చర్లపల్లి దగ్గర మరో టర్మినల్ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నాం. చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు భూమిని సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అంబర్‌పేట్, ఉప్పల్ ఫ్లైఓవర్లు రాష్ట్ర ప్రభుత్వ సహకారం కొరవడిన కారణంగానే పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించకపోయినా ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌ను కేంద్ర ప్రభుత్వం పూర్తిచేయడం జరిగింది. కొమురవెల్లి మల్లన్న దేవాలయానికి పెద్దఎత్తున భక్తులు వెళ్తారు. అక్కడ రైల్వేస్టేషన్ నిర్మాణానికి త్వరలోనే భూమిపూజ చేస్తాం. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేస్తున్నాం కిషన్ రెడ్డి చెప్పారు

# కాంగ్రెస్, బీజేపీది ఫెవికాల్ బంధం

**మొదటిపేజీ తరువాయి**

వల్లనే ప్రతిపక్షాలు కాంగ్రెస్‌ను వదిలి వెళుతున్నాయని విమర్శించారు. INDIA కూటమిలో చివరికు మిగిలేది రాహుల్ గాంధీ ఒక్కరేనని అన్నారు. ఢిల్లీలో మోదీని ఆపాలంటే కాంగ్రెస్ పార్టీతో కాదని ఆయన అన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి లేక మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే చేతులెత్తేసిందని విమర్శించారు.

**పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గొంతు వినిపించగలిగేదీ బీఆర్ఎస్సే**

పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ, బీహార్‌లో నితీశ్ కుమార్, పంజాబ్‌లో ఆమ్ ఆర్మీ పార్టీ మాదిరే తెలంగాణలో కేసీఆర్ నాయకత్వానికి తెలంగాణ ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. మోదీని అపేది ముమ్మాటికీ బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీల లీడర్లే అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. బండి సంజయ్, ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, వంటి బీజేపీ లీడర్లను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించింది కాంగ్రెస్ కాదు బీఆర్ఎస్ అని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కేటీఆర్ కోరారు. తెలంగాణ ప్రజల గొంతును పార్లమెంట్ లో వినిపించగలిగేది గులాబీ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కాకుండా బీఆర్ఎస్ వంటి పార్టీలకు ఓట్లు వేయాలని కోరారు.

**ఈ నెల కరెంటు బిల్లు సోనియాగాంధీ కట్టిందా**

మోసం కాంగ్రెస్ నైజమని.. హామీలను ఎత్తగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడలు వేస్తుందని కేటీఆర్ విమర్శించారు. ఓడ మీద ఉన్నప్పుడు ఓడ మల్లన్న ఒడ్డు కెక్కినంక బోడ మల్లన్న ఇదే కాంగ్రెస్ పార్టీ నైజమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉన్న కోటిన్నర మంది అర్హులైన మహిళలకు రెండున్నర వేల రూపాయల మహాలక్ష్మిని పార్లమెంటు ఎన్నికలకు ముందే అందించాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇంటికి వచ్చి వివరాలు తీసుకొని సంక్షేమ పథకాలు అందించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం ప్రచారం కోసం ప్రజలను లైన్‌లో నిలబెట్టి గందరగోళానికి గురి చేశారని అన్నారు. పరిపాలనపరమైన కారణాలు చెప్పి హామీలను ఎత్తగొట్టే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందని ఆరోపించారు. వచ్చేనెల బిల్లు కట్టవద్దు సోనియా కడుతుందని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి చెప్పిండు అని కేటీఆర్ గుర్తు చేశారు. మరి ఈ నెల కరెంటు బిల్లు సోనియాగాంధీ కట్టిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో షాక్ ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

**మోదీ ప్రధానమంత్రి కాదు పిరమైన ప్రధానమంత్రి**

కిషన్ రెడ్డికి మరోసారి ఓటు అడిగే హక్కు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అంబర్‌పేటలో ఓడిపోయిన కిషన్ రెడ్డి.. సానుభూతితో గత పార్లమెంట్ ఎన్నికల్లో కిషన్ రెడ్డి గెలిచిండని అన్నారు. ఈ ఐదేండ్లలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కిషన్ రెడ్డి ఏం చేశారో ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు ఏదైనా ఒక్క ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు తీసుకొచ్చిండా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో అతిపెద్ద గుడి కట్టింది పీజేఆర్ కుటుంబం... ఆయన కుమారుడు మన పార్టీలో ఉన్న ఏ రోజు దాన్ని ప్రచారానికి వాడుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. రామ మందిరం కట్టడం మంచిదే కానీ రాజకీయంగా, పరిపాలనాపరంగా బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.



**కేసీఆర్ షురూ చేసిన ప్రాజెక్టులు..**

# కట్టుడు పూర్తికాకముందే కూలుతున్నయ్

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుమీద వేలకోట్లు దోపిడీ చేసిందని కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముషంపల్లి స్కూల్‌సమావేశంలో మాట్లాడుతున్న మంత్రికి.. పాఠశాలలో పిల్లలకు, టీచర్లకు తాగునీటి గురించి స్థానికులు విన్నవించగా.. తక్షణమే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కిన్లీ కంపెనీ వారితో సమన్వయం చేసుకొని హైకెపాసిటీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా రెండు అదనపు క్లాస్ రూం లు, రూ. 5 లక్షల రూ లతో అంగన్‌వాడీ బిల్డింగ్ నిర్మాణం మంజూరు కు మంత్రి ప్రకటించారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మిగిలిన సీసీ రోడ్లకు రూ. 20 లక్షలు మంజూరు చేశారు. సైడ్ డ్రైన్ తో పాటు ఎస్సీ, బీసీ కాలనీలో సీసీ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు.

**స్కిల్‌డెవలప్‌మెంట్‌సెంటర్‌కు శంకుస్థాపన..**

రాజకీయాలు శాశ్వతం కాదని.. నాయకుడిగా మనం చేసిన మంచి పనులే మనల్ని పదికాలాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడుతాయని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన మంత్రి.. అనంతరం మాట్లాడుతూ.. ఇది ఒక భవనం కాదని ఎందరో నిరుద్యోగ యువతీ యువకుల జీవితాల్లో, కుటుంబాల్లో వెలుగులు నింపే దీపమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందరు నాయకుల్లాగా.. తాను ప్రారంభోత్సవాలు చేసి చేతులు దులుపుకునే రకం కాదని.. ప్రారంభించిన ప్రతీ పనిని పూర్తి చేసేవరకు పర్యవేక్షిస్తానని.. నిర్మాణం పూర్తయిన తర్వాత స్కిల్ సెంటర్లో నా నల్గొండ బిడ్డలకు కోర్సు ముగిసిన రెండు నుంచి మూడు నెలల్లో ఉపాధి దొరికేలా సిబ్బందితో పనిచేయిస్తానని మంత్రి తెలిపారు. అంతకు ముందు.. నల్గొండ పట్టణం పానగల్ లో రూ. 1 35 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న కొత్త బాలసదనం, రూ. 50 లక్షల వ్యయం తో నిర్మించనున్న వయోవృద్ధుల వసతి గృహం కు, నల్గొండ జిల్లా, కన గల్ మండలం దర్వేశి పురం గ్రామం లో రూ. 12 . 40 కోట్ల అంచనా తో నిర్మించనున్న మహబూబ్ నగర్-నల్గొండ రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి పునర్ నిర్మాణ పనులకి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ హరి చందన దాసరి, అడిషనల్‌కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, న్యాక్ డైరెక్టర్ జనరల్ భిక్షపతి, డైరెక్టర్ రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జగన్ పార్టీలో వైఎస్ లేరు

- ఉన్నది ఆ ముగ్గురే
- వై అంటే వైవీ సుబ్బారెడ్డి అని... ఎస్ అంటే సాయిరెడ్డి...ఆర్ అంటే రామకృష్ణా రెడ్డి
- పీసీసీ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్న ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి వైసీపీపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదని... వై అంటే వైవీ సుబ్బారెడ్డి అని... ఎస్ అంటే సాయిరెడ్డి...ఆర్ అంటే రామకృష్ణా రెడ్డి... అన్నారు. ఆ పార్టీలో వైఎస్ఆర్ లేరని అన్నారు. మీది జగన్ రెడ్డి పార్టీ..నియంత పార్టీ...ప్రజలను పట్టించుకోని పార్టీ అంటు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టే పార్టీ...వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టనీ పార్టీ అన్నారు.

తనపై ముప్పేట దాడి చేస్తున్నారని... అన్నివైపుల నుంచి దాడి చేస్తున్నారని చెప్పుకొచ్చారు షర్మిల. నా సొంత వాళ్ళు అనుకొని 3200 కిలోమీటర్ల పాదయాత్ర చేశానని ఆవేదన వ్యక్తంచేశారు. నా బిడ్డలను, ఇంటిని పక్కన పెట్టా.. వైసీపీ నీ నా బుజాల మీద వేసుకున్న... మనసు పెట్టీ పని చేశానని గుర్తు చేశారు. నా రక్తం దారపోశా..నా చెమటను దారపోశా... అదే వైసీపీ ఇప్పుడు నా మీద దాడి చేస్తుందని ఆరోపించారు. నా మీద ఎన్ని రకాలుగా దాడులు చేసిన నేను భయపడనని... ఇక్కడ ఉన్నది వైఎస్సార్ బిడ్డ అని... భయపడే వాళ్ళు ఎవరు లేరని హెచ్చరించారు. మీకు చేతనైంది చేసుకోండిని అని చీదరించుకున్నారు.

వైసీపీ చేస్తున్న యుద్ధానికి సిద్ధం సభపై కూడా ఫైర్ అయ్యారు షర్మిల. నేను రెడీ...ఈ యుద్ధానికి మేము రెడీ అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి హోదా రావాలి.. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం కావాలి... విశాఖ స్టీల్ ఉండాలి. ఉద్యోగాలు రావాలి తెలిపారు. రైతు రాజ్యం రావాలనే వైఎస్సార్ బిడ్డ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అడుగు పెట్టిందన్నారు.



తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర కు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 21న జాతర ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో శనివారం సెక్రటేరియట్ లో 'మేడారం మహా జాతర' పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఆఫీసర్లు పాల్గొన్నారు.

– విశాల భారతి, స్టేట్‌బ్యూరో

# ప్రవేశ పరీక్షల కన్వీనర్ల నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యామండలి
- మొత్తం ఏడు సెట్లకు ఏడుగురు కన్వీనర్లు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్రంలో నిర్వహించబోయే పలు ప్రవేశ పరీక్షలకు ఉన్నత విద్యా మండలి కన్వీనర్లను నియమించింది. ఈ మేరకు విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఆయా ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 'టీఎస్ఈఏపీసెట్' కన్వీనర్‌గా ప్రొఫెసర్ కుమార్, ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ నరసింహా చారి, టీఎస్ఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, టీఎస్ లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, టీఎస్ ఎడ్‌సెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని, టీఎస్‌పీఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ నియామకమయ్యారు. కాగా, తెలంగాణ ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు ఉన్నత విద్యా మండలి షెడ్యూల్‌ను విడుదల చేసింది. 2024- 25 అకడమిక్‌ఇయర్‌కు నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటించింది. కాగా, ఈసారి ఎంసెట్ ప్రవేశ పరీక్ష పేరును మారుస్తూ.. ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. గతంలో ఇంజినీరింగ్, మెడికల్‌లో ప్రవేశాలకు ఎంసెట్‌లో సాధించిన ర్యాంకుల ఆధారంగా సీట్లు భర్తీ చేసే వారు. కానీ, ప్రస్తుతం మెడిసిన్, డెంటల్, యునానీ, ఆయుర్వేద, హోమియో కోర్సుల్లో ప్రవేశాలకు నీట్‌ను నిర్వహిస్తున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జాతీయ స్థాయిలో ఈ పరీక్ష నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో మెడిసిన్(ఎం) అనే పదాన్ని ఎంసెట్ నుంచి తొలగించింది. దీంతో ఎంసెట్‌కు బదులు ఎప్‌సెట్‌గా మారనుంది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలో ప్రవేశాలకు మాత్రమే నిర్వహించే పరీక్ష కావడంతో ఎప్‌సెట్ (టీఎస్ ఈఏపీసీఈటీ)గా పేరు ఖరారు చేశారు. ఈ ఎప్‌సెట్ పరీక్షను మే 9 నుంచి మే 13 వరకు నిర్వహించనున్నారు. కాగా, ఇంజినీరింగ్ విభాగానికి మే 9 నుంచి 11 వరకు పరీక్ష జరగనుంది. అగ్రి కలర్చర్, ఫార్మసీ విభాగాలకు మే 12, 13 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహించనుంది.






# ప్రాపర్టీ షో వచ్చేను... 'మోకా' దొరికెను

## క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోకు సన్నాహాలు

## మార్కెట్ స్థితిగతులకు అనుగుణంగా రియల్ ప్రదర్శన







**విశాలభారతి, హైదరాబాద్ :**

కొంత సంవత్సరంలో ఇల్లు కొనాలనుకుంటున్నారా? కమర్షియల్ ప్రాజెక్టులో ఆఫీస్ స్పేస్‌లో ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నారా? లేదా శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర శివారుల్లో భవిష్యత్ పెట్టుబడిగా ఓపెన్ ప్లాట్ ఉండాలని భావిస్తున్నారా? ఇంకేందుకు మీరెక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే... మీకు కావాల్సిన భావితరాలకు తరగని స్థిరాస్తిని వడ్డించిన విస్తరిలా మీ ముందుకు తీసుకువస్తున్నది క్రెడాయ్ ప్రాపర్టీ షో. దేశంలోని అత్యున్నత రియల్ ఎస్టేట్ సంస్థ క్రెడాయ్ కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(క్రెడాయ్) హైదరాబాద్ సరికొత్త ప్రాజెక్టులతో, కొనుగోలుదారుల అభిరుచి, అవసరాలకు అనుగుణంగా 13వ ఎడిషన్ ప్రాపర్టీ షోను ఐటీ కారిడార్‌లోని హైటెక్స్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. మార్చి 8 నుంచి 10 వరకు జరిగే ఈ రియాల్టీ ప్రదర్శనలో నగరంలోని ప్రముఖ బిల్డర్లు, డెవలపర్లు, నిర్మాణ, బ్యాంకింగ్ సంస్థలు కొనుగోలుదారులకు అవసరమైన సేవలను అందించేందుకు రెడీ అవుతున్నాయి.

క్రెడాయ్ - హైదరాబాద్ ఆధ్వర్యంలో విశ్వనగరంగా ఎదుగుతున్న మహానగరంలో జరిగే ప్రాపర్టీ షోకు ఎంతో ప్రత్యేక ఉంది. కేవలం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పెట్టుబడులు, కొనుగోళ్లను పెంచడమే లక్ష్యంగా ప్రతి ఏటా క్రెడాయ్ హైదరాబాద్ సారథ్యంలో అట్టహాసంగా నిర్వహిస్తారు. అత్యుత్తమ గృహాలు, భవిష్యత్తుకు భరోసానిచ్చే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను కొనుగోలుదారుల ఎంచుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. కొనుగోలుదారుల అవసరాలు, ఎంచుకున్న ప్రదేశం, నచ్చిన బడ్జెట్ ఆధారంగా కలల సౌధాలను దక్కించుకులా ఈ ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది. ఎక్కడికి తిరగాల్సిన అవసరం లేకుండానే ఓపెన్ ప్లాట్ల నుంచి మొదలుకుంటే కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుల వరకు డెవలపర్‌లు, బిల్డర్‌లను నేరుగా కలుసుకునే వేదికగా క్రెడాయ్ హైదరాబాద్ ఈ ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది. శరవేగంగా నగరం నలువైపులా అభివృద్ధి చెందుతున్నట్లుగా ఏర్పడుతున్న హౌసింగ్ , కమర్షియల్ ప్రాజెక్టులకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా అన్ని రకాల ప్రాజెక్టులతో నిర్వహిస్తున్నారు.

**వడ్డించిన విస్తరి... క్రెడాయ్ ప్రాపర్టీ షో**

నిజానికి సొంతింటి కలలను సాకారం చేసుకోవాలని అందరికీ ఉంటుంది. కానీ ఎక్కడా కొనాలి. దీనిక కోసం ఏ ప్రాంతాన్ని ఎంచుకుకోవాలి. ఎక్కడా అభివృద్ధి కేంద్రీకృతమైంది. ఎక్కడైతే పెట్టిన పెట్టుబడికి భరోసాతోపాటు, వృద్ధి ఉంటుందనే విషయాల కోసం ఫుట్ వర్క్ చేస్తే గానీ అవగాహనకు రాలేం. అందుకే కొత్తగా సొంతింటిని కొనుగోలు చేసే వారు కూడా ఎలాంటి అయోమయానికి తావు లేకుండా వడ్డించిన విస్తరి లాంటి ప్రాపర్టీ షోను ప్రతి ఏటా క్రెడాయ్ హైదరాబాద్ నిర్వహిస్తోంది. గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, కోకాపేట్, పుప్పాలగూడ, నార్సింగి, తెల్లాపూర్, కొంపల్లి, శామీర్‌పేట్ వంటి ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులతో గణనీయమైన వృద్ధి నమోదు అవుతుంది. అవన్నీ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని నగరం నలువైపులా ఉన్న ప్రాజెక్టులను ఎంపిక చేసుకునేందుకు మోకా దొరకనుంది.



### హైదరాబాద్ సత్తాకు నిదర్శనమే వేల కోట్ల పెట్టుబడులు...



దేశంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా హైదరాబాద్ ఎదిగింది. దీంతో రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో స్థిరమైన పెరుగుదల నమోదు అవుతుంది. ఓవైపు భూములు, ప్రాపర్టీల ధరలు పెరుగుతున్న కొనుగోలుదారులు హైదరాబాద్ వేదికగా స్థిరాస్తిని సొంతం చేసుకునేందుకు ప్రాధాన్యత నిస్తున్నారు. నవంబర్-22తో పోల్చితే నవంబర్-23లో ప్రాపర్టీ డీల్‌లలో 25% పెరుగుదల ఉంది. ఈ కాలంలో 6,268 ఆస్తి ఒప్పందాలు జరిగాయి. ఇదీ ప్రభుత్వ ఖజానాను గణనీయంగా పెరిగేందుకు సహకరించింది. ఈ ఆస్తుల మొత్తం విలువ రూ. 3.741 కోట్లుగా ఉంటుందనే అంచనా ఉంది. మెరుగైన సౌకర్యాలు,పటిష్టమైన భద్రత, పెట్టుబడులపై ఖచ్చితతమైన రాబడితోనే కొనుగోలుదారులు హైదరాబాద్‌కు ప్రాధాన్యతనిస్తున్నారు. అదేవిధంగా మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ఆధునాతన సౌకర్యాలు ఉండే విలాసవంతమైన ప్రాజెక్టుల క్రయవిక్రయాలు జోరుగా సాగుతున్నాయి. క్రెడాయ్ హైదరాబాద్ 13వ ప్రాపర్టీ షో ద్వారా కొనుగోలుదారులకు నచ్చిన అత్యుత్తమ ప్రాజెక్టులను ఒకే చోట ఎంపిక చేసుకునేందుకు వీలుగా నిర్వహిస్తున్నాం. 2024లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తోంది. కొత్త ప్రభుత్వంలోనూ నగరాభివృద్ధిలో దూసుకుపోతుంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రెండు నెలల వ్యవధిలోనే రూ. 40,000/- కోట్లకు పెట్టుబడులను ఆకర్షించింది. వచ్చే పెట్టుబడులకు అనుగుణంగా మరిన్ని కార్యాలయాలు, నివాస స్థలాలకు డిమాండ్ ఏర్పడుతుంది. అదేవిధంగా మెరుగైన రవాణా సదుపాయాల్లో భాగంగా మెట్రో రెండో దశ విస్తరణ, చారిత్రక నగరానికి జీవనది లాంటి మూసీ కారిడార్ అభివృద్ధి వంటి ప్రణాళికలు నగరంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఊపందకుంటుంది.

- వి. రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్, క్రెడాయ్ హైదరాబాద్.

### పటిష్టంగా హైదరాబాద్ రియల్ మార్కెట్....



హైదరాబాద్‌లో అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్ నగరం యొక్క ఆర్థిక స్థిరత్వాన్ని ప్రతీక. ఇవే అంశాలు పెట్టుబడులను, ఇంటి యజమానులను ఆకర్షిస్తుంది. ఓవైపు రియల్ ధరలు పెరుగుతున్నా... హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో స్థిరంగానే క్రయవిక్రయాలు సాగుతున్నాయి. వచ్చే రెండేళ్లలో దాదాపు 35-38 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో హై-క్వాలిటీ బిజినెస్ పార్కులు రానున్నాయి. ఈ విస్తరణతో గృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులకు ఆధునిక నివాస సముదాయాల నుంచి అధునాతన వాణిజ్య స్థలాలు, రిటైల్ ప్రాజెక్టులను ఎంపిక చేసుకోవచ్చు.

- ఎన్.జైదీప్ రెడ్డి - ప్రెసిడెంట్ ఎలెక్ట్, క్రెడాయ్ హైదరాబాద్

### మొదటి మూడు నగరాల్లో హైదరాబాద్ ఒకటి...



హైదరాబాద్‌లో ఔట్‌సోర్సింగ్ కేంద్రాలు, బ్యాక్ ఆఫీస్‌లు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్లతో కమర్షియల్ స్పేస్ అత్యంత శక్తివంతంగా మారింది. దీంతో ప్రపంచస్థాయిలో ఆఫీస్ స్పేస్ కోసం డిమాండ్ ఏర్పడటంతో ఇన్వెస్ట్‌మెంట్-గ్రేడ్ ఆఫీస్ స్టాక్‌లో గణనీయమైన పెరుగుదల నమోదైంది. 2022 నుంచి 2023 నాటికి 100మిలియన్ చదరపు అడుగుల సెప్టెంబర్ 2023 చివరి నాటికే 119 మిలియన్ చదరపు అడుగులకు కమర్షియల్ స్పేస్ చేరింది. లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ వంటి కీలకమైన రంగాలతో 2023 మొదటి తొమ్మిది నెలల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో అత్యుత్తమ మూడు మెట్రో నగరాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది. రాబోయే మూడేళ్లలో 1,30,000 రెసిడెన్షియల్ యూనిట్లు వచ్చే అవకాశం ఉంది. ఐటీ, పరిశ్రమలు విస్తరిస్తున్న ప్రాంతాలలో క్రమంగా నివాసయోగ్యత పెరగనుంది.

- బి. జగన్నాథ్ రావు - జనరల్ సెక్రటరీ, క్రెడాయ్ హైదరాబాద్.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
4
ఆదివారం,
28.01.2024
హైదరాబాద్



# భావితరాలకు మార్గదర్శకం 'కూరెళ్ల'

- బీజేపీ సీనియర్ నేత పీవీ శ్యాంసుందర్ రావు
- 'పద్మ శ్రీ' రావడంపై విఠలాచార్యకు సన్మానం
- లైబ్రరీ డెవలప్‌మెంట్‌కు రూ. 30 వేలు ఆర్థిక సాయం

**రామన్నపేట, విశాల భారతి:**

సాహిత్యమే ఊపిరిగా 50 ఏండ్లుగా రచనలు చేస్తున్న కూరెళ్ల విఠలాచార్య భావితరాలకు మార్గదర్శకం అని బీజేపీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పూర్వ అభ్యర్థి పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. శనివారం రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో కూరెళ్ల విఠలాచార్య నివాసానికి వెళ్లిన శ్యాంసుందర్‌రావు ఆయనను శాలువాతో సత్కరించి లైబ్రరీకి రూ. 30 వేలు ఆర్థికసాయం అందజేశారు. కూరెళ్ల విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. విఠలాచార్య తన ఇంటిని గ్రంథాలయంగా మార్చి లక్షలాది పుస్తకాలు సమకూర్చడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఎంతోమంది పరిశోధక విద్యార్థులు నేడు కూరెళ్ల గ్రంథాలయం బాట పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నకరికంటి మొగులయ్య, అశోక్ , ప్రభాకర్ రావు, ఉపేందర్, రామకృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్ పై యుద్ధానికి సిద్ధం

- ఎన్నికలు వస్తున్నాయనే జనంలోకి జగన్
- పీలేరు సభలో చంద్రబాబు
- ఎన్నికలు వస్తున్నాయనే జనంలోకి జగన్

**అమరావతి, విశాలభారతి:** వైసీపీ ప్రభుత్వానికి ఎక్స్‌పెయిరీ డేట్ దగ్గర పడిందని చంద్రబాబు మండిపడ్డారు. పీలేరు బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజాకోర్టులో జగన్‌కు శిక్ష పడే సమయం రానే వచ్చిందని అన్నారు. ఇన్ని రోజులు పరదాలు కట్టుకొని తిరిగిన వైసీపీ అధినేత, సీఎం జగన్ ఎన్నికల టైంలో జనం బాట పడుతున్నారని ఆరోపించారు. జగన్‌పై ఆ పార్టీ లీడర్లు చేస్తున్న పనులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి ఎక్స్‌పెయిరీ డేట్ దగ్గర పడిందని చంద్రబాబు అన్నారు. ప్రజాకోర్టులో జగన్‌కు శిక్ష పడే సమయం రానే వచ్చిందని అన్నారు. ఐదేళ్లుగా ప్రభుత్వంపై ఉన్న కోపాన్ని కసిగా మార్చి ఓటు రూపంలో బుద్ధి చెప్పాలన్నారు. ఇన్ని రోజులపాటు ప్రజలకు దూరంగా ఉంటూ పరదాలు కట్టుకొని తిరుగుతూ వచ్చిన జగన్ ఇప్పుడు ప్రజల్లోకి వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు సిద్ధం అంటున్నారని అన్నారు. తాము కూడా యుద్ధానికి సిద్ధమని ప్రకటించారు చంద్రబాబు. ఎన్నికల బరిలో టీడీపీ జనసేన దూసుకెళ్తాయని కచ్చితంగా వైసీపీ జెండా పీకేయడం ఖాయమని అభిప్రాయపడ్డారు. నాయకులపై కూడా జగనన్‌కు నమ్మకం లేదని... అందుకే ఇష్టం వచ్చినట్టు అభ్యర్థులను మార్చిస్తున్నారని.. ఇప్పుడు వారు కూడా పోటీ చేయలేమని పారిపోతున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేకపోయిన జగన్ ప్రజలను కూడా సరిగా పట్టించుకోలేదని విమర్శించారు. అన్నిప్రాంతాలకు ద్రోహం చేశారని దుయ్యబట్టారు. పాలన చేతకాకపోవడం ఒక ఎత్తైతే అబద్ధాలు చెప్పడంలో మాత్రం పీహెచ్‌డీ చేశారని మండిపడ్డారు చంద్రబాబు. సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఇవ్వలేదని అన్నారు. ప్రజలకి కూడా పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కుంటున్నారని ధ్వజమెత్తారు.





# పవన్.. జనసైనికులు సంతృప్తిగా లేరు

- టీడీపీ, జనసేన పొత్తుపై హరిరామ జోగయ్య కామెంట్స్
- పాలకొల్లులో లేఖ విడుదల

**అమరావతి, విశాలభారతి:** జనసేన – టీడీపీ పొత్తు విషయంలో తాజాగా జరుగుతున్న పరిణామాలపై మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆయన ఈ మేరకు ఓ లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో టీడీపీ, జనసేన పార్టీల మధ్య సీట్ల కేటాయింపు అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తు ధర్మంలో జనసేనను విస్మరిస్తూ చంద్రబాబు నాయుడు టీడీపీ అభ్యర్థులను మండపేట, అరకు నియోజకవర్గాలకు ప్రకటించడం తప్పని అన్నారు. ఇలాంటి చర్య పొత్తుధర్మాన్ని విస్మరించడమే అవుతుందని హరిరామ జోగయ్య పేర్కొన్నారు. చంద్రబాబు ప్రకటనకు విరుగుడుగా పవన్ కల్యాణ్ జనసేనకు పట్టుకొమ్మలైన రాజోలు, రాజానగరం సీట్లను ప్రకటించినప్పటికీ జనసైనికులు సంతృప్తి చెందడం లేదని హరిరామ జోగయ్య పేర్కొన్నారు. సామాజికంగా, ఆర్థికంగా బలంగా ఉన్న పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి, ఉంగుటూరు, తణుకు, నిడదవోలు నియోజకవర్గాలను జనసేనకు ప్రకటించినట్లయితే పవన్ కల్యాణ్ కు ఎంత నిబద్ధత ఉందో తేటతెల్లమయ్యేదని అన్నారు. పొత్తులో భాగంగా.. 25 నుండి 30 స్థానాలు మాత్రమే జనసేనకు కేటాయిస్తే 25 సంవత్సరాల యువత భవిష్యత్తుకు పెద్దపీట వేస్తామన్న పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు అర్థం లేకుండా పోతుందని హరిరామ జోగయ్య పేర్కొన్నారు. తక్కువ స్థానాలకు పవన్ కల్యాణ్ ఒప్పుకుంటే సదరు పొత్తు విఫల ప్రయోగంగా మారే ప్రమాదం లేకపోలేదని అన్నారు. 2024 ఎన్నికలకు జనసేనతో పొత్తు టీడీపీ మనుగడకు అత్యవసరమని, టీడీపీ నాయకులు, క్యాడర్ గుర్తుంచుకోవాలని హరిరామ జోగయ్య లేఖలో పేర్కొన్నారు.







శ్రీ సాయి హరిహర కన్స్ట్రక్షన్స్ సిఎండి యాదవ రెడ్డి గారికి

శతాబ్ది టౌన్షిప్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎండి శ్రీనివాస్ రెడ్డి గారికి

ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా ఎండి శ్రీనివాస రెడ్డి గారికి



శాంతా శ్రీరామ్ కన్స్ట్రక్షన్స్ జిఎం దినేష్ గారికి



వాసవి గ్రూప్ మార్కెటింగ్ హెడ్ కుశలవ రెడ్డి గారికి

**ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల అధిపతులు, వ్యాపారవేత్తలు.. 'శ్రీ సాయి హరి హర కన్‌స్ట్రక్షన్స్' సీఎండీ యాదవరెడ్డి , 'శతాబ్ది టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శ్రీనివాస్‌రెడ్డి , ఎస్ఆర్ఆర్ ఫ్యార్ట్యూన్ ఇన్‌ఫ్రా ఎండీ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి , శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ జీఎం దినేశ్, వాసవి గ్రూప్ మార్కెటింగ్ హెడ్ కుశలవరెడ్డికి 'కీర్తి మీడియా హౌస్ డైరెక్టర్‌మాదారపు అశోక్ 'విశాల భారతి' తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 'విశాల భారతి' ఎడిటర్ గడ్డం శ్యామ్, నెట్‌వర్క్ ఇన్‌చార్జి పగిళ్ల అశోక్, పలువురు రిపోర్టర్లు ఉన్నారు.**

– విశాల భారతి, సిటీ బ్యూరో



# 'హెచ్ఎండీఏ బాలకృష్ణ' అవినీతిలో కేటీఆర్ హస్తం..

- మాజీ కమిషనర్ అరవింద్ కుమార్ అండతోనే అక్రమాలు
- పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఫైర్

**విశాల భారతి, సిటీబ్యూరో:**

ఇటీవల ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ అయి రాష్ట్రంలో సంచలనం సృష్టించిన 'రెరా' కార్యదర్శి, హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ బాలకృష్ణ అవినీతి వ్యవహారమంతా మాజీ మున్సిపల్‌మంత్రి కేటీఆర్, మాజీ హెచ్ఎండీఏ కమిషనర్ అరవింద్‌కుమార్ అండదండలతోనే జరిగిందని పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌ఆరోపించారు. శనివారం ఆయన ఓయూలో మీడియాతో మాట్లాడుతూ.. బాలకృష్ణ కుంభకోణం వెనుక కేటీఆర్ అండ్ అరవింద్ కుమార్ హస్తం బరాబర్ ఉందన్నారు. సంబంధం లేదంటున్న ఆ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పదేండ్ల పాలన అవినీతిపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. హైదరాబాద్, రంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో విలువైన భూముల 'హస్తగతం' చేసుకోవడం లో కేటీఆర్ బృందం అవినీతికి తెగబడిందన్నారు. హెచ్ఎండీఏ బాలకృష్ణ లాగానే మరికొంత మంది తిమింగళాలు ఉన్నాయని, వాళ్లు కూడా జైళ్లకు వెళ్లే సమయం దగ్గరలోనే ఉందన్నారు. ప్రజాపాలన పై మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్, హరీ శ్‌రావు కు లేదని దయాకర్ హితవు పలికారు. హెచ్ఎండీఏలో ఒక డైరెక్టర్ రూ. 500 కోట్లు సంపాదిస్తే.. పోస్ట్ ఇచ్చిన కేటీఆర్ ఎంత సంపాదించాలని తెలంగాణ సమాజం అలోచించాలని అన్నారు. ఏడేండ్లు పని చేసిన బాలకృష్ణ దాదాపు వేల ఎకరాలకు లేఔట్ పర్మిషన్ ఇచ్చారన్నారు. ఢిల్లీలో ఉన్న అరవింద్ కుమార్ ని తీసుకవచ్చి హెచ్ఎండీఏ కమిషనర్ పోస్ట్ ఇచ్చి అవినీతికి తెగబడ్డారన్నారు. అరవింద్‌సెలవు పెట్టి విదేశాలకు వెళ్లే ప్రత్నయం చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం, మేడిగడ్డ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి ప్రాజెక్ట్ మోడల్ పెట్టి పైసల కోసం ప్రాజెక్ట్ సృష్టించారని విమర్శించారు. గత ప్రభుత్వ పాలన లో ప్రజలు ఈసడించే స్థాయిలో అవినీతి జరిగిందని దయాకర్‌అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 50 రోజుల పాలన తోనే తెలంగాణ లో అనేక మార్పులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ లో దాదాపు 57 శాఖల్లో అవినీతి అధికారులు గత పాలనలో దోపిడీ జరిగిందని, డైరెక్టర్ గా ఇచ్చిన లే ఔట్లలో ప్రభుత్వం విచారణ జరిపిస్తుందని అన్నారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్‌పార్టీ అవినీతి అధికారులకు అవకాశం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ ఓయూ ప్రెసిడెంట్ మేడ శ్రీను, ఓయూ విద్యార్థి నాయకులు సుమన్ గౌడ్, స్వాతి , సైదులు, మహేంద్ర, రాజు, రమేశ్‌తదితరులు పాల్గొన్నారు.



# అభిమన్యున్ని కాదు.. అర్జునుడ్ని

- సిద్ధం సభలో సీఎం జగన్
- యుద్ధంలో చంద్రబాబు సహా ప్రతి ఒక్కరూ ఓడిపోవాల్సిందే

**అమరావతి, విశాలభారతి:**

సీఎం జగన్ భీమిలి నియోజకవర్గం సంగివలసలో ఏర్పాటు చేసిన వైసీపీ 'సిద్ధం' బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు . భీమిలిలో ఇవాళ తనకు అటు సముద్రం, ఇటు జన సముద్రం కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. సభకు వచ్చిన ప్రతి ఒక్కరిలోనూ ఒక్కో సేనాధిపతి కనిపిస్తున్నారని అన్నారు. ఇటు పక్క పాండవ సైన్యం ఉంటే, అటు పక్క కౌరవసైన్యం ఉందని... ఈ యుద్ధంలో చంద్రబాబు సహా ప్రతి ఒక్కరూ ఓడిపోకతప్పదు అని సమరోత్సాహం ప్రదర్శించారు. పద్మవ్యూహంలో చిక్కుకుపోవడానికి తాను అభిమన్యుడ్ని కానని, తాను అర్జునుడ్ని అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ అర్జునుడికి తోడు శ్రీకృష్ణుడి వంటి ప్రజలు తోడున్నారని చెప్పుకొచ్చారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీకి 175కి 175 సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబుకు ఎప్పుడూ కూడా ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదు. అందుకే దత్తపుత్రుడ్ని తోడు తెచ్చుకున్నారు. గత ఎన్నికల్లో టీడీపీకి 23 స్థానాలు వచ్చాయి. ఈసారి అవి కూడా రావు. ఈ ఎన్నికల యుద్ధం అబద్ధానికి, నిజానికి మధ్య జరుగుతుంది. మోసానికి, నిజాయతీకి మధ్య జరుగుతుంది. గత ఎన్నికల్లో మేం ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చాం. చంద్రబాబు ఇచ్చిన 650 హామీల్లో 10 శాతం కూడా నెరవేర్చలేదు. ఇప్పుడు చెప్పండి. ఎవరిది విశ్వసనీయత? చంద్రబాబు ఏం చేశాడో చెప్పడానికి ఏమీ లేదు. చేసిందేమీ లేదు కాబట్టి చెప్పుకోలేడు. కానీ, మీ బిడ్డ చేసిన మంచినే నమ్ముకున్నాడు. ప్రజలు ఉన్నారన్న ధైర్యంతోనే మీ బిడ్డ ఎన్నికలకు వెళుతున్నాడు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలన అందిస్తున్నాం. ప్రతి నెలా 1వ తేదీనే ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం. ప్రతి గ్రామంలో విలేజి క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకువచ్చాం. రైతు భరోసా ఇస్తున్నాం, ఆర్బీకేలను నిర్మించాం. విద్యా సంస్కరణలు అమలు చేస్తున్నాం. నాడునేడు పేరిట పాఠశాలలను ఆధునీకరిస్తున్నాం. పేదింటి బిడ్డలకు కూడా ఇంగ్లీషు మీడియం చదువును అందుబాటులోకి తీసుకువచ్చాం. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం గురించి ఆలోచించిన పార్టీ వైసీపీనే. సామాజిక న్యాయం అంటే ఏమిటో చేసి చూపించామని అన్నారు.



# ఘనంగా విజ్ఞాన్స్‌బోట్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- హాజరైన పలువురు ప్రముఖులు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**




నిజాంపేట విజ్ఞాన్స్ బోట్రి స్కూలు 29 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక తరగతులకు సంబంధించిన వార్షికోత్సవం కొండాపూర్ విజ్ఞాన్ ప్రాంగణంలో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి , గౌరవ అతిథిగా కేపీ వివేకానంద్, విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సర్వతో ముఖా భివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తోందని, తల్లిదండ్రుల సహాయ సహకారంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. విజ్ఞాన్ సంస్థ పై తల్లిదండ్రులకు ఉన్న నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ ఏ రంగము గొప్పది కాదు అని అలా అని ఏది చిన్నది కూడా కాదు అని ఏ పని చేసినా దానిలో గొప్ప సంతోషం పొందాలని సూచించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులతో విజయాన్ని కోరుకునే ప్రతి ఉపాధ్యాయుడు నిజాయితీ గా ఉండాలి అని సూచించారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ బాల్య దశ చాలా ముఖ్యమైనదని ప్రతి తల్లి తండ్రి కూడా తమ పిల్లలను సరియైన పద్ధతిలో పెంచాలని పిల్లల జ్ఞానేంద్రియాలు సరిగ్గా పనిచేయాలంటే వారిని అతి గారాబంగా పెంచకుండా వారి పనులు వారిని చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకుంటూ భయమే మనిషి మొదటి శత్రువు అని దాన్ని జయించాలంటే ప్రతి తల్లి తండ్రి మార్కుల మీద కాకుండా పిల్లల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రోత్సహించారు. గౌరవ అతిథి కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి విద్య అందించాలో రుద్రమదేవి వెన్నతో పెట్టిన విద్య అని, విద్యార్థి మొదటి గురువు తల్లి అని మొదటి పాఠశాల ఇల్లు అందుకే ప్రతి తల్లి తండ్రి ఉపాధ్యాయులతో సహకరించాలని అన్నారు. ప్రిన్సిపాల్ పద్మజ వార్షిక నివేదిక సమర్పించారు. విజ్ఞాన్ గత విద్యా సంవత్సరంలో సాధించిన ఘన విజయాలను వివరించారు. అనంతరం ప్రాథమిక తరగతులకు చెందిన బాల బాలికలు వివిధ రకాల "థీమ్" లతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పిల్లల నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి విజ్ఞాన్ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సందీప్ క్రాంతి కిరణ్, విజ్ఞాన్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

**ఏఐసీసీ తెలంగాణ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ సుజాత పాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

**కూకట్ పల్లి,విశాలభారతి:** టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం గాంధీ భవన్ లో కార్యవర్గ, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏఐసీసీ తెలంగాణ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ సుజాత పాల్ ను శాలువాతో సత్కరించిన పీసీసీ వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, కాల్వ సుజాత, భవానీ రెడ్డి, సంధ్యా రెడ్డి. ఈ సందర్భంగా సుజాత పాల్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీసుకోవలసిన చర్యలు, పార్టీ శ్రేణులకు చేయవలసిన దిశా నిర్దేశాల గురించి టిపిసిసి అధికార ప్రతినిధులకు వివరించి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నేడు మన ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని, దగాపడ్డ తెలంగాణ ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

# అత్యాధునిక "క్రిటికల్ కేర్ నెఫ్రాలజీ"పై అంతర్జాతీయ సదస్సు

**యశోద హాస్పిటల్స్ హైటెక్-సిటీ లో తెలంగాణ గవర్నర్ తమిళ్ సై చే ప్రారంభం**




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అభివృద్ధి చెందుతున్న దేశాలలో గత మూడు దశాబ్దాలుగా గర్భదారణలో తీవ్రమైన మూత్రపిండాల గాయం (ఏకేఐ) గణనీయంగా తగ్గిందని అయినప్పటికీ,ఇది ఇప్పటికీ గర్భస్థ పిండం మరణాలు,అలాగే గర్భధారణలో ఉన్న వ్యక్తి ఆనారోగ్యంతో సంబంధం కలిగిన ఒక ముఖ్యమైన సమస్యగానే ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ్ సై సౌందర్య రాజన్ అన్నారు. ప్రపంచం నలుమూలలనుండి అమెరికా, ఇంగ్లాండ్,యూరప్,లాటిన్ అమెరికాల నుండి వచ్చిన 30 మందికి పైగా అగ్రశ్రేణి కిడ్నీ వైద్య నిపుణులు గర్భధారణ సమయంలో వచ్చే మూత్రపిండాల సమస్యలు, వాటికి ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య విధానాలతో ఆ సమయంలో చికిత్స ఎలా అందిదాలనేదనిపై ఏర్పాటుచేసిన మూడురోజుల అంతర్జాతీయ సదస్సును తెలంగాణ రాష్ట్ర గవర్నర్, డాక్టర్. తమిళ్ సై సౌందరరాజన్ శనివారం ప్రారంబించారు.ఈ సందర్భంగా తమిళ్ సై సౌందరరాజన్, మాట్లాడుతూ..ఆధునికతను సంతరించుకుంటూ తన పరిధిని విస్తరించుకుంటున్న కిడ్నీ వైద్య విజ్ఞాన శాస్త్రంలో చోటుచేసుకుంటున్న సరికొత్త ఆవిష్కరనలపై దృష్టిసారించేందుకు వివిధ దేశాల వైద్య నిపుణుల మధ్య వైద్య విజ్ఞానాన్ని పంచుకోవడానికి వేదికగా నిలిచిందని అన్నారు.యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ నెఫ్రాలజీపై నిర్వహించిన అత్యాధునిక అంతర్జాతీయ సదస్సును ఆమె యశోద యాజమాన్యాన్ని అభినదించారు.యశోద హాస్పిటల్స్ డైరెక్టర్, డాక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ ఏకేఐ నిర్ధారణ సీరం క్రియేటినిన్ పెరుగుదలపై ఆధారపడి ఉంటుందన్నారు. ప్రపంచంలో దాదాపు 850 మిలియన్ ప్రజలు ఏదో ఒక మూత్రపిండాల వ్యాధితో సతమతమవుతున్నారని తెలిపారు. వీరిలో 5 మిలియన్ నుంచి 10 మిలియన్ మంది వరకు డయాలిసిస్ కానీ మూత్రపిండాల మార్పిడి కానీ అవసరమౌతోందన్నారు. ప్రజల్లో మూత్రపిండాల వ్యాధులపైన, మూత్రపిండాల ఆరోగ్యం పైన అవగాహన ఎంపీందించడానికి క్రిటికల్ కేర్ నెఫ్రాలజీపై ఆయా వ్యాధుల నిర్దిష్ట చికిత్సా విధానాలగురించి విస్తృతంగా చర్చించేదుకు,శిక్షణ ఇచ్చేందుకు అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వైద్య నిపుణులు ఎందరో ఈ అంతర్జాతీయ సదస్సులో పాలుపంచుకోటానికి ఉత్సాహంగా ముందుకు రావటం హర్షణీయమని అన్నారు.ఈ సదస్సుకు హాజరైన వెయ్యి మందికి పైగా యువ ఇంటెన్సివిస్టు, అనస్థీషియాలజిస్టులు, సర్జన్లు, నెఫ్రాలజిస్టుకు అక్యూట్ కిడ్నీ గాయం ఏకేఐ నిరంతర మూత్రపిండ పునస్థాపన చికిత్స (సిఆర్ఆర్టీ) లో ఉన్న వివిద సంక్లిష్టతలను అర్ధం చేసుకోవడంతోపాటు కిడ్నీ వైద్య రంగంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ అంతర్జాతీయ వైద్య నిపుణులతో వారి అనుభవాలను పంచుకునే విధంగా ఈ ముడు రోజుల అంతర్జాతీయ సదస్సును రుపొందిచడం జరిగిందనన్నారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి,తదితరులు పాల్గొన్నారు.



# వచ్చేనెల 11న 'అనురాగ్ సెట్'

- **ఫిబ్రవరి 10 వరకు రిజిస్ట్రేషన్ కు అవకాశం**
- **ఆన్ లైన్, ఆఫ్ లైన్ పద్ధతిలో ఎగ్జామ్**
- **తొలి పది ర్యాంకులకు వంద శాతం ఫీజు రాయితీ**
- **11 నుంచి 25 ర్యాంకులకు 50 శాతం, 26 నుంచి 100 ర్యాంకులకు ఫీజులో 25 శాతం రాయితీ**
- **వెల్లడించిన అనురాగ్ వర్సిటీ సీఈవో నీలిమ**

**విశాలభారతి,తెలంగాణ బ్యూరో :** ఇంజినీరింగ్, నర్సింగ్, అగ్రికల్చర్ లో 202425 విద్యాసంవత్సరం ప్రవేశాలకు గాను ఫిబ్రవరి 11వ తేదీన 'అనురాగ్ సెట్' నిర్వహిస్తున్నట్లు అనురాగ్ యూనివర్సిటీ సీఈవో నీలిమ తెలిపారు. ఘట్ కేసర్ లోని తమ యూనివర్సిటీలో అనురాగ్ సెట్ కు సంబంధించిన వివరాలను శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పరీక్ష రాయాలనుకున్న విద్యార్థులు ఫిబ్రవరి 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టంచేశారు. కాగా అప్లికేషన్ కు ఎలాంటి రుసుము ఉండబోదని, ఉచితంగా చేసుకోవచ్చని ఆమె చెప్పారు. అందరికీ విద్య అందాలనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పరీక్షను ఆన్ లైన్, ఆఫ్ లైన్ మోడ్ లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆఫ్ లైన్ పద్ధతిలో పరీక్షను హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లో, తమిళనాడు, కర్ణాటకలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అనురాగ్ సెట్ ద్వారా విద్యార్థులకు రూ.6.5 కోట్ల మేర స్కాలర్ షిప్ రూపంలో అందించనున్నట్లు నీలిమ పేర్కొన్నారు. అనురాగ్ సెట్ లో 1 నుంచి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వంద శాతం ఫీజు రాయితీ అందించనున్నట్లు నీలిమ స్పష్టంచేశారు. 11 నుంచి 25 ర్యాంకులు సాధించిన వారికి 50 శాతం ఫీజు రాయితీ, 26 నుంచి 100 ర్యాంకులు సాధించిన వారికి 25 శాతం ఫీజులో రాయితీ అందించనున్నట్లు స్పష్టంచేశారు. కాగా ఎప్ సెట్ లో 1 నుంచి 10 వేల లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు 50 శాతం రాయితీ, 10,001 నుంచి 15 వేల ర్యాంకు సాధించిన వారికి 25 శాతం, 15,001 నుంచి 25,000 ర్యాంకు సాధించిన వారికి 10 శాతం ఫీజు రాయితీ కల్పించినున్నట్లు తెలిపారు. ఇక జేఈఈలో 1 నుంచి 50 వేల లోపు ర్యాంకు సాధించిన వారికి 50 శాతం, 50,001 నుంచి 75 వేల ర్యాంకు సాధించిన వారికి 25 శాతం, 75,001 నుంచి లక్ష ర్యాంకు లోపు ఉన్న వారికి 10 శాతం ఫీజులో రాయితీ కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఇంటర్ లో 75 శాతం మార్కులు సాధించి అనురాగ్ సెట్ ద్వారా అడ్మిషన్ పొందిన తొలి 500 మంది విద్యార్థులకు ఉచితంగా ల్యాప్ టాప్ అందిస్తున్నట్లు నీలిమ స్పష్టంచేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు ఎప్ సెట్ లో 20 వేల లోపు ర్యాంకు సాధించిన వారికి ఫీజులో 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే తమ యూనివర్సిటీలో 4th క్లాస్ స్టాఫ్ గా విధులు నిర్వర్తిస్తున్న వారి విద్యార్థులకు 75 శాతం ఫీజు రాయితీ అందిస్తున్నట్లు నీలిమ వెల్లడించారు. అలాగే ఎన్సీసీ తో పాటు స్పోర్ట్స్ లో రాణించే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులో 100 శాతం రాయితీ అందించనున్నట్లు అనురాగ్ వర్సిటీ సీఈవో నీలిమ తెలిపారు.

**భుఆక్రమణ అంటూ తప్పుడు కేసు పెట్టారు**

భూఆక్రమణ అంటూ తన భర్తతో పాటు తనపైనా తప్పుడు కేసు పెట్టారని అనురాగ్ వర్సిటీ సీఈవో నీలిమ అన్నారు. తాను 2011 నుంచి యూనివర్సిటీకి వస్తున్నానని, తమపై వారిని ఇప్పటి వరకు చూడలేదని ఆమె పేర్కొన్నారు. కేసు పెట్టిన వారు ఈ అంశంపై కోర్టుకు కూడా వెళ్లొచ్చని, తమకెలాంటి అభ్యంతరం లేదన్నారు. తన భర్త పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక పార్టీలో ఉండటం, ఎమ్మెల్యే కాబట్టి తనను ఇలాంటి కేసులతో వేధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె మండిపడ్డారు. గతంలో తీన్మార్ మల్లన్న అనే వ్యక్తి కూడా ఇలాగే ఆరోపణలు చేశారని, ఆయన యూట్యూబ్ చానల్ లో, పేపర్లలో ఇష్టం వచ్చినట్లుగా వార్తలు రాశారని, కనీసం తమ ఒపీనియన్ కూడా తీసుకోలేదని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. తమపై కేసు పెట్టిన వారికి ఏదయినా ఇబ్బంది ఉంటే వారు నేరుగా వచ్చి తమతో కలిసి మాట్లాడొచ్చని ఆమె వెల్లడించారు. తాము చట్టాన్ని విశ్వసిస్తున్నామని, ఈ ఆరోపణలపై లీగల్ గా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టంచేశారు.




# స్వేచ్ఛ సమానత్వంకై ప్రజా సమస్యలను పరిష్కరించండి

**పల్లె నర్సింహ తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి కార్యదర్శి**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలంలో ఉప్పల్ బస్ డిపో ముందు తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్రస్థాయి బస్సు జాతకు మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఘన స్వాగతం పలుకుతూ హైదరాబాద్ నుంచి హనుమకొండ వరకు జరిగే ఈ బస్సు జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రచ్చ కిషన్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో జనవరి 27, 28 తేదీలలో స్వేచ్ఛ, సమానత్వం, సమాజ మార్పు, కళారంగా సమస్యల సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారం ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మద్దుమ్, సురవరం ప్రతాపరెడ్డి, సుద్దాల హనుమంతు, కాళోజి నారాయణరావు, అమర కళాకారుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తూ సభలో, ర్యాలీలు జరుగుతాయి కావున కవులు, కళాకారులు, అభ్యుదవాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష &కార్యదర్శులు మణికంఠ & పుట్ట లక్ష్మణ్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి బి బాలరాజ్ ,ప్రజానాట్యమ జిల్లా అధ్యక్షురాలు కే ప్రమీల, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, బి కే ఎం యు మండల కార్యదర్శి కే మహాలక్ష్మి, A రమా తార, దండు మదర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, చిన్నబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# క్రీడలతో ఆరోగ్య పరిరక్షణ

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


**కూకట్ పల్లి, విశాలభారతి:** క్రీడలు దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడతాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాజీవ్ గాంధీనగర్ లో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, కులాలకు మతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన కోరారు. ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటుగా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ అధ్యక్షులు అజీజ్, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, యూత్ అసోసియేషన్లు క్రీడాకారులు పాల్గొన్నారు.



# శివాలయాలను సందర్శించిన హైకోర్టు జడ్జీ

**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపల్ పరిధిలోని చారిత్రక శివాలయాలను హైకోర్టు జడ్జ్ పుల్ల కార్తీక్ శనివారం సందర్శించారు. ఎరకేశ్వర, నామేశ్వర, త్రికుటాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గుంత రాజగోపాల్, జూనియర్ సివిల్ జడ్జ్ జే. ప్రశాంతి, అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, ఆర్డిఓ కృష్ణయ్య, డిఎస్పి నాగభూషణం, సీఐ అశోక్ రెడ్డి, రూరల్ ఎస్సై సాయిరాం, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్, శివాలయాల కమిటీ చైర్మన్ బిక్షం , కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్, చింత వెంకన్న, సంద సైదులు, రాపర్తి శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.





# కళా ప్రపంచం పుస్తకావిష్కరణ

ముషీరాబాద్,విశాలభారతి: సమాజం మార్పుకు చిత్రకళ ఎంతో దోహదం చేస్తుందని ప్రముఖ చిత్రకారుడు రావూరి సుభాష్ బాబు అన్నారు. చిత్రకారుల కృషి చరిత్ర గతిని మారుస్తుందని పేర్కొన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో ఎల్ ఆర్ వెంకటరమణ రూపొందించిన చిత్రకళ వ్యాసాలు కళా ప్రపంచం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ కవి ఏనుగు నరసింహారెడ్డి, రావూరి సుభాష్ బాబు, తెలంగాణ సాహితీ కార్యదర్శి కే ఆనందచారి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. చిత్రకారుల గురించి యువతకు తెలియజేయడానికి ఈ పుస్తకం ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ రఘు, శ్రీనివాస్, రూప్ కుమార్, డబ్బికార్ తదితరులు పాల్గొన్నారు.



# పీడీఎస్యూ విద్యానగర్ ఏరియా కొత్త కమిటీ ఎన్నిక

- **అధ్యక్షుడిగా గౌతం, ప్రధాన కార్యదర్శిగా ఆసిఫ్**
- **9 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పాటు**

**విశాల భారతి, సిటీ బ్యూరో:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పీడీఎస్యూ) విద్యానగర్ ఏరియా కొత్త కమిటీ ఎన్నికైంది. శనివారం విద్యానగర్లోని మార్క్స్ భవన్ లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశం అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గౌతం, ప్రధాన కార్యదర్శిగా ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా సాయి, సహాయ కార్యదర్శిగా గణేశ్, ట్రెజరర్గా ప్రవళిక, సభ్యులుగా గణేశ్,చరణ్, పవన్, శివ ను ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గంతో పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్, ఉపాధ్యక్షుడు గడ్డం శ్యామ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మహేశ్, గడ్డం శ్యామ్.. మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 'నూతన జాతీయ విద్యా విధానం- 2020 ' పేరుతో విద్యను కాషాయీకరణ, కార్పొరేటీకరణ దిశగా ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. అశాస్త్రీయ, అభూత విద్య, జ్యోతిష్యంను స్టూడెంట్ల మెదళ్లలో చొప్పిస్తూ.. శాస్త్రీయ విద్యను తిరోగమనం వైపు తీసుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే 'నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యానగర్ కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శులు గౌతం, ఆసిఫ్లు మాట్లాడుతూ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్లాంటి మహనీయుల పోరాట స్ఫూర్తితో విద్యా సమస్యల పరిష్కారం కోసం.. శక్తి వంచన లేకుండా పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కంచనపల్లి శ్రీను, జిల్లా నాయకులు గణేశ్, పవన్, శ్రీకాంత్, మహేశ్,రాజు తదితరులు పాల్గొన్నారు.


ప్రధాన కార్యదర్శి అసిఫ్


అధ్యక్షులు గౌతం



# ఎమ్మెల్సీ జనాబ్ఆమీర్అలీఖాన్‌ను కలిసిన ముజీబ్

**టీఎన్జీవో హైదరాబాద్ కమిటీ తరపున శుభాకాంక్షలు**
**ఉద్యమకారులను ఎంపిక చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు**

**విశాల భారతి, సిటీబ్యూరో:**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియామకమైన సియాసత్ ఉర్దూ పేపర్ ఎడిటర్ జనాబ్ అమీర్ అలీ ఖాన్ ను టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ఎస్ఎం హుస్సేనీ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీ వర్గానికి అమీర్ అలీ ఖాన్ సేవలు ఎంతో అవసరమని, రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ ను నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ నసీరుద్దీన్, వికాస్ రెడ్డి పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల గడువు పొడిగిస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం..!!




రేషన్ కార్డుల ఈ కేవైసీ గడువును ఫిబ్రవరి నెలాఖరు వరకు పొడిగిస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. జనవరి 31తో ఈ గడువు ముగియనుంది. త్వరగా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించడంతో రేషన్ దుకాణాల దగ్గర జనాలు బారులు తీరుతున్నారు. పలు రకాల సమస్యలు తలెత్తడంతో గడువు పొడిగించాలని డిమాండ్స్ రావడంతో ఈ మేరకు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.





# పెండింగ్ పనుల నిధులు మంజూరు చేయండి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** గత ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం మంజూరైన పనులకు సంబంధించిన 475 కోట్ల రూపాయల నిధులను సత్వరమే మంజూరు చేయాలని, గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పటాన్ చెరు మండలం ఖద్ద నూరు గ్రామంలో శుక్రవారం ఒక కోటి 14 లక్షల 60 వేల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం నూతన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న ప్రస్తుత తరుణంలో పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. గత దశాబ్ది కాలంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా నిలపడంతోపాటు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఎంపీటీసీ నాగజ్యోతి లక్ష్మణ్, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట రెడ్డి, గ్రామపంచాయతీ పాలక వర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**రైతుల ఆర్థిక అభ్యున్నతికి కృషి..**
**- పిఎసిఎస్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునికతను జోడించి అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రైతుల ఆర్థిక అభ్యున్నతికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు దన్నుగా నిలవాలని ఆయన కోరారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలో 60 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రైతులు పండించిన పంటల నిలవ కోసం ఆధునిక గోదాములు నిర్మించడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు బిక్షపతి, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, పాలకవర్గం సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా సామ్యూల్, దస్తగిరి**

**మునగాల, విశాలభారతి:** మండల్ ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు, సీనియర్ పాత్రికేయులు గాయం సత్యనారాయణ రెడ్డి (జి ఎస్ రెడ్డి) మాట్లాడుతూ ఎన్నికైన నూతన కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతుందని తెలిపారు. మండలంలోని పలు రకాల సమస్యలను వెలికి తీసి ప్రజల పక్షాన పోరాడేందుకు జర్నలిస్టులు ఎల్లప్పుడూ కృషిచేయాలని కోరారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు చేపట్టే సామాజిక కార్యక్రమాలకు సహకరించాలన్నారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా బెజవాడ గోవర్ధన్, మండల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ జె సామ్యూల్, ప్రధాన కార్యదర్శిగా షేక్ దస్తగిరి, ఉపాధ్యక్షులుగా ఎల్ నాగబాబు, జాయింట్ సెక్రటరీగా తుమ్మల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎస్ గోపి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా అనంతుల శ్రీను, దామెర రవి, ధరావత్ రవిలు ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడ్డారని తెలిపారు.



# క్రీడల తో మానసిక ఉల్లాసం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**విశాలభారతి,కొత్తూరు:** క్రీడలతో యువతలో మానసిక ఉల్లాసంతో పాటు దేహ దారుఢ్యం పెంపొందుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. శనివారం నందిగామ మండల పరిదిలోని మసీద్ మామిడిపల్లి గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4వ జిల్లా స్థాయి వాల్ బాల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలలో ఫస్ట్ ప్రైస్ గెలిచిన వారికి రూ.50 వేలు సెకండ్ ప్రైస్ గెలిచిన వారికి రూ.25వేలను అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, వైస్ ఎంపీపీ మంజుల తులసి రాం నాయక్, ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, దర్శన్, నర్సింహా, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం

**మందమర్రి టౌన్, విశాల భారతి:** మందమర్రి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ దీపకాంతులతో రాత్రి పగలు అనే బేధం లేకుండా అన్ని పనులనూ సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ ఆల్వా ఎడిసన్ అని అన్నారు. ఎలక్ట్రిషన్స్ అందరూ ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి అజీజుర్ రహ్మాన్, సెక్రటరీ పిల్లి మల్లేష్, కోశాధికారి మద్ది వేణుగోపాల్ గౌడ్, కుమార్, వై సురేష్, కే.వాసు, ఎండి మొయినూర్ రెహమాన్, జి శేఖర్, రవీందర్, మధుకర్, అనిల్, లక్ష్మణ్, రబ్బానీ, హైమధ్, శివ ప్రసాద్, సయ్యద్ జమీల్, మల్లేష్, సందీప్, ఎండి సమీర్ పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ రామ శోభ యాత్రా

**పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అయోధ్య శ్రీరామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం శుభ సందర్భంగా అయోధ్య రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన జరిగిన శుభసందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల అపర్ణ సైబర్ జోన్ టవర్స్ నుండి రంగనాథ స్వామి దేవాలయం వరకు నిర్వహించిన శ్రీ రామచంద్ర శోభ యాత్రను ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రిపగడ సత్యనారాయణ ,ప్రసాద్ మరియు స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.


వరద నీటి కాలువ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం: నార్నే శ్రీనివాసరావు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తాను ఎల్లవేళల కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. డివిజన్ పరిధిలోని జానకి రామ టవర్స్ వద్ద చేపడుతున్నటువంటి స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి శనివారం హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్,వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, దేవి డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,కాలనీ వాసులు హరి సురేష్,ఆదినారాయణ,కిరణ్, నవీన్, సురేష్,శరత్,ప్రభాకర్, మణికంఠ,విజయ్,తులసి, తదితరులు పాల్గొన్నారు.



# డి పెండెంట్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**మందమర్రి టౌన్, విశాల భారతి:** మెడికల్ ఫిట్నెస్ పూర్తి చేసుకుని సింగరేణిలో ఉద్యోగంలోకి చేరడానికి వేచి చూస్తున్న డిపెండెంట్ ఉద్యోగులను వీలైనంత తొందరగా విధుల్లోకి చేర్చుకోవాలని, జూనియర్ అసిస్టెంట్లుగా ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చల ప్రతినిధి, 11మెన్ కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి వ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో పిలుపుమేరకు నిరసన కార్యక్రమాల్లో భాగంగా మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 3నెలలుగా డిపెండెంట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోకుండా యాజమాన్యం ఆలస్యం చేస్తుండటంతో వారి కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే యాజమాన్య స్పందించి, తొందరగా డిపెండెంట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఆర్కేపి బ్రాంచ్ కార్యదర్శి ఆర్నకొండ ఆంజనేయులు, కేంద్ర కమిటీ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, ఏరియా జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ఎమ్మెల్యే గాంధీ పర్యటన



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండలోని మారుతి నగర్ కాలనీలో ఎస్ఎమ్ఆర్ అపార్ట్మెంట్స్ పక్కన తలెత్తిన రోడ్డు సమస్య పై కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా రోడ్డును వదిలి ప్రహరీ గోడ నిర్మించుకోవాలని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని కోరారు. పంచాయితీ లే ఔట్ ప్రకారం, కోర్ట్ స్టే ఆర్డర్ ఉండగా పనులు చేయడం భావ్యం కాదని,4 గురు బిల్డర్లు ఉండటం వలన సమన్వయం లోపం వలన సమస్య తలెత్తిందని,సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, అధికారుల సమక్షంలో రోడ్డు ను పరిశీలించారు.కాలనీ వాసులు రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని,నిర్ణిత రోడ్డు ను వదిలి ప్రహరి నిర్మించుకోవాలన్నారు. ప్రజావసరాల దృష్ట్యా కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని ఎమ్మెల్యే తెలియచేసారు.కాలనీ వాసులు,బిల్డర్ ఇరువురు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.కాలనీ వాసులకు నిర్ణిత ప్రకారం ఉన్న రోడ్డు మార్గంను కల్పించాల్సిందిగా అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులు రూట్ మ్యాప్ ను ఖరారు చేసి రోడ్డు మార్గంకు సులభతరం చేయాలని,కాలనీ వాసులు అధైర్య పడకూడదని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు.మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ మెహ్రా, టిపిఎస్ లు రవీందర్,రమేష్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారబోయిన రవీందర్ యాదవ్,ప్రసాద్, శ్రీకాత్,ప్రసాద్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# విశాల భారతి పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**చేవెళ్ల, విశాల భారతి:** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తన స్వగృహంలో శనివారం విశాల భారతి 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాల భారతి పత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తుందని ఆయన అన్నారు. అనతి కాలంలో ప్రజలకు అతి చేరువలో ఎదిగిందని.. భవిష్యత్తులో మరింత ఎదగాలని ప్రభుత్వానికి ప్రజలకు సమస్యలను చేరువలో ముందుండాలని చెప్పారు. అదే విధంగా విశాల భారతి నూతన 2024 క్యాలెండర్ ను ఆవిష్కరణ.. సీఐ లక్ష్మారెడ్డి, ఎస్సై వీరబ్రహ్మం చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.



# కేతావత్ సోమ్లాల్ నాయక్ కి శుభాకాంక్షలు

**కార్పొరేటర్ భూక్య సుమన్**

**మేడిపల్లి,విశాలభారతి:** ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతావత్ సోమ్లాల్ నాయక్ భగవద్గీతలోని 701 శ్లోకాలను బంజారాల భాషలోకి తర్జుమా చేసినందుకు సాహిత్య విభాగంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది.ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ నాయ్,అసోసియేట్ అధ్యక్షులు మోహన్ సింగ్,మోహన్ నాయక్ సెక్రెటరీ సలహాదారు మోహన్ నాయక్,రాష్ట్ర సెక్రటరీ బోడుప్పల్ కార్పోరేటర్ భూక్య సుమన్,ట్రెజరర్ సీతారాం నాయక్,ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్స్ రాంబాబు నాయక్,శంకర్, నాయకులు సూర్యనారాయణ,మాలు నాయక్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా
# పాము నారాయణ ఎన్నిక

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి సీతయ్యపేట్ పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి గణతంత్ర దినోత్సవం నాడు ఎన్నిక జరగగా ఓటింగ్ పద్ధతిన గెలిచి శుక్రవారం రోజు నూతన అధ్యక్షుడిగా పాము నారాయణ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా పాము నారాయణ మాట్లాడుతూ.. పద్మశాలి సంఘంకు సేవచేసే భాగ్యం కలిగిందని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, పద్మశాలి సంఘం శ్రేయస్సు తన వంతు తోడ్పడుతానని తెలిపారు. అలాగే నూతన కార్యదర్శిగా క్యాదరి నారాయణ, కోశాధికారిగా అంకం ఆనంద్ ఎన్నికయ్యారు. ఏకగ్రవంగా ఉపాధ్యక్షులుగా దువ్వ భూమేష్, ఉప కార్యదర్శిగా ఇంజపురం మహేందర్, గౌరవ అధ్యక్షులు జక్కుల గంగాధర్, కార్యవర్గ సభ్యులు బిల్లా పురుషోత్తం, బిల్లా నవీన్, లోకం విష్ణు, చాట్ల స్వామి, గుండుక శంకర్, ఏల్దుర్తి రవి, తిరుపతి, చాట్ల రవి ఎన్నికయ్యారు.

# కమ్యూనిస్టులకు ప్రజలు అండగానిలవాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

**మహబూబాబాద్ ,విశాల భారతి:** పేదల హక్కుల కోసం నిరంతరం పోరాటాల నిర్వహించే కమ్యూనిస్టులకు ప్రజలు అండగా నిలవడం ద్వారా ప్రజాస్వామిక హక్కులు కాపాడబడతాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. డోర్నకల్ మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యవర్గ సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో పేదలకు అందే విధంగా కార్యకర్తలు చురుకుగా పని చేసి పార్టీ విస్తరణకు తోడ్పడాలని కోరారు. కేంద్రంలో పాలన చేస్తున్న బిజెపి దేశంలో ప్రజలు ఆకలి, అనారోగ్యం, అధిక ధరలు, ఉపాధి లేమితో బాధపడుతుంటే, భక్తిని మతాన్ని రాజకీయాలతో కలగలపి రాముని పేరుతో తిరిగి అధికారంలోకి రావడానికి పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటాలతో ప్రయత్నాలు చేయడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఆకలి సూచీలో 122 దేశాలలో భారత్ 107 వ స్థానం ఆక్రమించింది గత నాలుగేళ్లలో నిరుపేదల సంఖ్య 19 కోట్ల నుండి 35 కోట్లకు చేరిందని, 67% సంపద కేవలం 1 శాతం కుబేరుల చేతిలోకి, 50 శాతం మంది దగ్గర కేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉందని ఇలాంటి అసమాన తల భారత్ సృష్టిస్తు, కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఇంటికి పంపించాలని అన్నారు. పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా పార్టీ విరోచిత పోరాటాలను ఘనంగా ప్రచారం నిర్వహించి పార్టీ సభ్యత్వాన్ని మరింత పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి తురక రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, కే ప్రబేష్, స్వామి, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## శివాలయాలను సందర్శించిన హైకోర్టు జడ్జీ

సూర్యాపేట, విశాలభారతి: మున్సిపల్ పరిధిలోని చారిత్రక శివాలయాలను హైకోర్టు జడ్జ్ పుల్ల కార్తీక్ శనివారం సందర్శించారు. ఎరకేశ్వర, నామేశ్వర, త్రికుటాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గుంత రాజగోపాల్, జూనియర్ సివిల్ జడ్జ్ జే. ప్రశాంతి, అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, ఆర్డిఓ కృష్ణయ్య, డిఎస్పి నాగభూషణం, సీఐ అశోక్ రెడ్డి, రూరల్ ఎస్సై సాయిరాం, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్, శివాలయాల కమిటీ చైర్మన్ బిక్షం , కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్, చింత వెంకన్న, సంద సైదులు, రాపర్తి శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి హోటల్ పై దాడి




**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలోని ఓ హోటల్ యజమానికి స్థలం యజమానికి మధ్య ఘర్షణ చోటు చేసుకున్న వైనం భద్రాచలం పట్టణంలో నెలకొన్నది వివరాల్లోకి వెళితే. గత కొంతకాలంగా స్థలం యజమాని అగ్రిమెంట్ రాయించుకున్నారు దాని గడువు మూసిందని సదరు స్థలం యజమాని దాన్ని ఖాళీ చేయాలని హోటల్ యజమానికి చెప్పారని తెలిసింది. దానికి హోటల్ యజమాని జరుపులు పెట్టుకుంటూ వచ్చారని ఆ చర్చలు కొంత కాలం నుండి నడుస్తున్నాయని చర్చలు విఫలమైనందున స్థల యజమాని గడువు ఇచ్చినా కూడా ఖాళీ చేయనందున హోటల్ యజమానికి స్థలం యజమానికి మాటా మాటా పెరిగి ఘర్షణ దాకా దారితీసింది. ఈ నేపథ్యంలో కొందరు దుండగులు హోటల్ అర్ధరాత్రి ధ్వంసం చేశారని హోటల్ యజమాని ఆరోపించారు. ఆదిలా ఉండగా స్థల యజమాని అనుచరులను హోటల్ లో అకారణంగా నిర్బంధించారని స్థల యజమాని వర్గీయులు తెలిపారు.

## పొలాల కోసం రైతన్న తిప్పలు



**గరిడేపల్లి, విశాలభారతి :** నాగార్జునసాగర్ ఆయకట్టులోని గరిడేపల్లి మండలంలోని రైతులు పొలాలు ఎండిపోతుండడంతో పంట పొలాలను కాపాడుకోవడం కోసం నరక యాతన అనుభవిస్తున్నారు. రవి సీజన్లో వరి నాట్లు వేసిన తర్వాత గత 15 రోజుల నుండి భూగర్భ జలాలు భారీగా అడుగంటడంతో సేద్యం చేసిన వరి పొలాలను కాపాడుకోవడం కోసం లక్షల్లో ఖర్చు పెట్టడానికి కూడా వెనుకడుగు వేయడం లేదు. ఎకరానికి 20000 వరకు ఖర్చు పెట్టి సాగు చేసిన పంట పొలాలు కండ్ల ముందు ఎండిపోతుండడంతో చెల్లించిన రైతు గుండెలు గుబ్బేలుమంటూ రైతులు బోర్లు మరియు బావులు పూడిక తీయడం కోసం వేల నుండి లక్షల వరకు కూడా ఖర్చు పెట్టడానికి వెనుకాడడం లేదు. బోరు వేస్తే నీరు పడతాయో పడవో తెలియదు కానీ సుమారు 50 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అదే బావి పూడిక తీయడం కోసం అయితే సుమారు 50 వేల నుండి 80 వేల వరకు ఖర్చు అవుతుంది. మనుషుల సహాయంతో క్రేన్ సహాయంతో పూడిక తీయడానికి 30 వేల నుండి 40 వేల వరకు ఖర్చు అవుతుంది. ఇంత గడ్డు పరిస్థితిలో కూడా రైతన్న వెనుకడుగు వేయకుండా అపర భగీరధుని లాగా పోరాటం చేస్తున్నాడు. కాబట్టి రైతును ఆదుకోవాలని ప్రభుత్వం ఆదుకోవడం కోసం నాగార్జునసాగర్ జలాశయం నుండి ఒక తడి నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరుకుంటున్నారు.



## మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలి

**ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**

**తొర్రూర్ ,విశాలభారతి:** ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్,ఎఫ్,ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ జూనియర్ కళాశాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసింది అన్నారు. ప్రభుత్వం కళాశాలకు సరైన భవనం లేక తీవ్ర ఇబ్బందిగా మారింది అన్నారు. భవనం శిధిలావస్థలో ఉండడం వలన విద్యార్థులు బిక్కు బిక్కు మంటు చదువుకోవాలసి వస్తుంది అన్నారు. గత ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారు అన్నారు. విద్యార్థులు అందరూ ఎస్,ఎఫ్,ఐ సభ్యత్వం తీసుకోని విద్యార్థులు సమస్యలు పరిష్కర పోరాటంలో ముందుండాలి అని పిలుపునిచ్చారు. నాయకులు వినోద్,నరేష్,మహేష్,వెంకి తదితరులు పాల్గొన్నారు.




## వివాదంలో గుంటూరు కారం

**మహబూబాబాద్ బయ్యారం విశాల భారతి:** గుంటూరు కారం సినిమాలో విలన్స్ కు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టాడు ఆన్ని అదేవిధంగా మడత కూర్చి బూతు పాటను తొలగించాలని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ బయ్యారం మండల అధ్యక్ష కార్యదర్శి, రమేష్, సురేష్ డిమాండ్ చేశారు.ఈరోజు జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పిడితప్రజల విముక్తి కీ మార్గం చూపిన మహనీయుల పేర్లను సినిమా లో విలన్లకు పెట్టడం సరికాదని వారు అన్నారు. అదే విధంగా నూతన విద్య విదానం 2020ను రద్దు చేయాలని ప్రొటెస్ట్ మార్చ్ ఫిబ్రవరి లో డిల్లీ లో జరుగు కార్యక్రమమునును జయప్రదం చేయాలని వారు యువత కు పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో వీరచందర్ రాజు, వెంకటేష్, హరి సింగ్, మధు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ పాఠశాలగా ఇమాంపేట ఆదర్శ పాఠశాల

**సూర్యాపేట, విశాలభారతి:** ఉత్తమ పాఠశాలగా సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాల ఎంపికయింది. శనివారం జిల్లా కేంద్రం లోని జెడ్పిహెచ్ ఎస్ (బాలుర) పాఠశాలలో సదిశ ఫౌండేషన్ వారు నిర్వహించిన అవార్డు ప్రజెంటేషన్ కార్యక్రమంలో ఇమాంపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బి. శంకర్ నాయక్ సదిశ ఫౌండేషన్ డైరెక్టర్ దామెల్ల కోటేశ్వరరావు, డిసిఈబి సెక్రటరీ కళారాణి, జడ్.పి.హెచ్. ఎస్ బాయ్స్ పాఠశాల హెడ్మాస్టర్ గోలి పద్మ, టిజియుఎస్ జిల్లా నాయకులు మోతిలాల్ చేతుల మీదుగా బెస్ట్ స్కూల్ ఇన్ ఓపెన్ కేటగిరి అవార్డుని అందుకున్నారు. ఈ సందర్భంగా సదిశా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ గణిత శాస్త్రంలో పాఠశాల చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ఇమాంపేట ఆదర్శ పాఠశాలకు ప్రకటిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. శంకర్ నాయక్ మాట్లాడుతూ మా పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు చేసిన కృషి మరవలేనిదని, వారి ప్రోత్సాహంతోనే విద్యార్థులు వివిధ గణిత శాస్త్ర పోటీ పరీక్షల్లో రాణిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు మా కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి. శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇమాంపేట ఆదర్శ పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు బి .స్వప్న, వై. మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**చిట్యాల, విశాలభారతి:** పట్టణంలోని లయోలా టెక్నో స్కూల్లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలను నెరవేర్చాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండే కష్టసుఖాలు తమకు తెలిసిందని వారు చెప్పే ప్రతి విషయాన్ని జాగ్రత్తగా వినాలని విద్యార్థుల అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుందర్ రాజు, ప్రిన్సిపాల్ జమీరుద్దీన్, డైరెక్టర్లు కిరణ్, వెంకన్న, శ్రవణ్ ఉపాధ్యాయులు మధు, జానకి, లక్ష్మి, రాణి నర్మదా, సలేహా, హజీరా, సుల్తానా, ఉష, లావణ్య, అనిత, జ్యోతి, యశోద, సరస్వతి, దుర్గ, ప్రభ, నాగజ్యోతి, సురేందర్, శ్రీశైలం, టిఈటి రాజు,తదితరులు పాల్గొన్నారు.



## నైతిక గెలుపు మాదే

**అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు**

**సూర్యాపేట, విశాలభారతి:** ఒక్క కౌన్సిలర్ చేసిన మోసం వలన అవిశ్వాసం వీగిపోయినప్పటికీ, నైతికంగా విజయం తమదేనని అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక బాలాజీ గార్డెన్స్ లో క్యాంపు నుంచి వచ్చి వారు విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి ఆత్మ గౌరవం కోసమే అవిశ్వాస తీర్మానం పెట్టామనీ, 18 మంది టిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను వ్యతిరేకించడానికి కారణం కూడా అదే అని అన్నారు. మేము 31మంది కౌన్సిలర్లతో కలసి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అంతు చూస్తామని హెచ్చరించారు. కౌన్సిలర్ల 17 రోజుల శ్రమను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వృధా చేశాడని బగ్గుమన్నారు. పెద్ద ఎత్తున బేరం మాట్లాడుకుని వెళ్లిన గండూరి పావని కృపాకర్ చరిత్ర హీనుడిగా మిగులుతాడనీ చెప్పారు. గత నాలుగేళ్లుగా కౌన్సిలర్లకు ఎలాంటి గౌరవం లేదని , 15 మంది ఎస్సీ కౌన్సిలర్లు ఉన్నా అన్నపూర్ణకే చైర్పర్సన్ పదవి ఎందుకు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పైసాకు, ప్రలోభాలకు లొంగకుండా అవిశ్వాస తీర్మానం నెగ్గించుకుందామని, ఆత్మవిశ్వాసంతో ఉంటే మా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ కొట్టారనీ వాపోయారు. మున్సిపాలిటీలో జరిగే ప్రతి అవినీతి పనిలో మా 31 మంది కౌన్సిలర్లము అడ్డు పడుతమాని, వార్డులలో అభివృద్ధి జరగలేదని తాము అవిశ్వాస తీర్మానం పెట్టామని వెల్లడించారు.అభివృద్ధి పనులు జరగడం లేదనీ , ఎలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే పనులు జరుగుతాయో అలాంటి వ్యక్తితోనే తాము క్యాంపుకు వెళ్లామని ,ఒకే వ్యక్తితో మా 31 మంది కౌన్సిలర్లకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కార్యకర్తలను బెదిరించడం, రాయబారాలు పంపడం చేసినా తాము లొంగలేదనీ,కేవలం డబ్బుతో ఏదైనా చేయవచ్చని జగదీష్ రెడ్డి ఒకే ఒక్క కౌన్సిలర్ ను కొన్నడని ఆరోపించారు. చైర్పపర్సన్ ఎన్ని ఎత్తులు వేసిన మేమంత కలిసి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, బచ్చలకూరి శ్రీనివాస్ , ఎడ్ల గంగాభవాని, అనంతుల యాదగిరి, జ్యోతి కరుణాకర్, జహీర్, కక్కిరేణి శ్రీనివాస్, భైరు శైలేందర్, షఫీ ఉల్లా, ఎలిమినేటి అభినయ్, వెలుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## హామీలను అమలు చేయాలి

- **కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
- **బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

సూర్యాపేట, విశాలభారతి: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలతో పాటు ప్రత్యేకంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఏల్గూరి గోవిందు అధ్యక్షతన నిర్వహించిన కల్లుగీత కార్మిక కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు గ్రామపంచాయతీ తీర్మానం ఆధారంగా ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు 30 రోజుల లోపు ఇస్తామన్నారని, జనగాం జిల్లాకు పాపన్న జిల్లాగా పేరు మారుస్తామన్నారని గుర్తు చేశారు. పెన్షన్ ప్రస్తుతం ఇస్తున్న గీత కార్మికులతో పాటు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి 4,000లు చేయూత పెన్షన్ ఇస్తామని, బెల్ట్ షాపులు రద్దు చేస్తామని అన్నారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం వాటిని అమలు చేయాలని కోరారు. ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పడం, గీత కార్మికుల ఉపాధి మెరుగుపరచడం, కార్పొరేషన్ నికి తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయడం, మరియు వృత్తిలో ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని, ప్రతి కల్లు షాప్ కు ఐదెకరాల భూమి, ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుణగంటి కృష్ణ, జేరిపోతుల కృష్ణ,బట్టిపల్లి నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

- **మరిపెడ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు**
- **కురవి మండల కేంద్రములో కరపత్రాల ఆవిష్కరణ**

**మహబూబాబాద్, విశాల భారతి:** కురవి మండల వ్యాప్తంగా ఫిబ్రవరి 9,10 తేదీలలో జరిగే టాలెంట్ టెస్ట్ పరీక్షలో ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోనే సరైన మంచి అవకాశం. త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు,పోటీ పరీక్షల్లో విద్యార్థులకు సిద్ధం చేసేందుకు,విద్యార్థులలో ఉన్న భయం పోగొట్టేందుకు నిర్వహించే పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి బసు మాట్లాడుతూ..ఈ టాలెంట్ టెస్ట్ ని ప్రతి పదవ తరగతి విద్యార్థి వినియోగంగా ఉంటుంది అన్నారు.ఈ పరీక్ష రాయడానికి 25 రూపాయలు ప్రవేశ రుసుము ఉంటుంది అని తెలిపారు.ఈ ప్రశ్నపత్రం తెలుగు,ఇంగ్లీషు మీడియాలలో ఉంటుంది అని తెలిపారు.ఈ పరీక్ష ప్రథమ,ద్వితీయ, తృతీయ గెలుపొందిన వారికి నగదు బహుమతులు ఇవ్వడం జరిగుతుంది అని తెలిపారు.మరిన్ని వివరాలుకు 9948154021 ఫోన్ చెయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరెందర్, నాయకులు మౌలానా, వెంకి, గణేష్, పరమోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎవరూ అధైర్య పడొద్దు

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**

**మిర్యాలగూడ, విశాలభారతి:** పార్టీ నేతలు ఎవరూ అధైర్య పడొద్దు పార్టీ శ్రేణులకు భరోసాగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ క్రియాశీలక సభ్యురాలు గంగుల స్వప్న ఇటివలే రోడ్డు ప్రమాదములో మృతి చెందగా ఆమె భర్త నాగార్జున కు పార్టీ సభ్యత్వ భీమా రూ. 2 లక్షల చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణులకు నిరంతరంగా అందుబాటులో ఉంటామన్నారు. ఏ సమస్య ఉన్న సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, డీసీఎం ఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, దామరచర్ల జెడ్పీటీసీ అంగోతు లలిత హతిరాం నాయక్, చింతపల్లి సర్పంచ్ బానావత్ లలిత సక్రు నాయక్, ప్రకాశ్ నాయక్, బిక్షం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, షేక్ ఫయాజ్, చెన్ను రాంరెడ్డి, వెంకట్ రెడ్డి ఉన్నారు.



# అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**తొర్రూరు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని ఫతేపురంలో ఎంజిఎన్ఆర్, ఈజిఎస్ నిధులు రూ. 20 లక్షలు, మడిపల్లిలో ఆర్ జిఎస్ఏ నిధులు రూ.20 లక్షల నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ లు, కార్యదర్శులకు శాలువా కప్పి సన్మానం చేసి వారి కుర్చీలలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలేనని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మన అందరిపై ఉందని, రాష్ట్రాన్ని నడిపించడంలో సచివాలయం ఎంత కీలక పాత్ర పోషిస్తుందో, గ్రామాన్ని నడిపించడంలో కూడా గ్రామపంచాయతీ అంత కీలక పాత్ర పోషిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు గ్యారెంటీ అమలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని గ్యారెంటీలను కూడా అమలు చేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉంటానని,ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చన్నారు. గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, సీఈవో టి రమాదేవి, డిపిఓ శ్రీహరి ప్రసాద్,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పి ఆర్ డి ఈ ప్రసన్నకుమార్, ఎంపీడీవో సింగారపు కుమార్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరుగా నమోదు చేసుకోవాలి



**నూతనకల్, విశాలభారతి:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పరిధిలోని పట్ట భద్రులు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన పట్టభద్రులు ఫారం 18 ద్వారా ఫిబ్రవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు కొరకు డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడి కార్డు, పాస్ ఫోటోతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసి గెజిటెడ్ అధికారులతో అటెస్టేషన్ చేయించి తహశీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని నిరుద్యోగుల పక్షాన పనిచేసే నిజాయితీ గల వ్యక్తిని ఎన్నుకోవాలని పట్టభద్రులను కోరారు.



# సహకరించిన వారికి కృతజ్ఞతలు

**సర్పంచ్ రవీందర్**

**చిట్యాల, విశాలభారతి:** తాళ్ల వెల్లంల గ్రామ అభివృద్ధికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని సర్పంచ్ జనగాం రవీందర్ అన్నారు. శనివారం నిర్వహించిన గ్రామ పంచాయతీ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గత 5సం.లు గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేసానని అందుకు ప్రజలు నాయకులు అధికారులు సహకారం అందించారని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సేవలను కొనియాడుతూ వారిని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజయ్య, కార్యదర్శి మాధవ రెడ్డి,డా.సుజిత, వార్డు సభ్యులు, నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ విగ్రహం ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష



- విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే వరకు దీక్షను కొనసాగిస్తాం
- తెల్లాపూర్ కౌన్సిలర్ కొల్లూరి భరత్

**పటాన్ చెరు,విశాలభారతి:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో యుద్ధనౌక దివంగత గద్దర్ విగ్రహం ఏర్పాటు కోసం తెల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరి భరత్ శనివారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నెల 31న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహం ఏర్పాటు చేస్తున్న స్థలం హెచ్ఎండీఏ పరిధిలోకి వస్తుందని అధికారులు ఫిర్యాదు చేయడంతో ఇటీవల అక్కడ పనులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ విగ్రహం ఏర్పాటు కోసం హెచ్ఎండీఏ అనుమతులు ఇవ్వకపోవడంతో అధికారుల తీరును నిరసిస్తూ కౌన్సిలర్ భరత్ శనివారం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. భరత్ చేస్తున్న దీక్షకు వివిధ పార్టీల, యూనియన్ల నాయకులు, హెచ్సీయూ విద్యార్థులు, పీఎస్టీయూ విద్యార్థి సంఘాల నేతలు, గ్రామ ప్రజలు మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భరత్ మాట్లాడుతూ గతంలో తెల్లాపూర్లో గద్దర్ సంస్మరణ సభ నిర్వహించిన సమయంలోనే విగ్రహ ఏర్పాటు అంశాన్ని అందరి దృష్టికి తీసుకెళ్లామని దానికి అనుగుణంగా మున్సిపల్ కౌన్సిల్లో ఏకగ్రీవ తీర్మాణం కూడా చేశామని తెలిపారు. హెచ్ఎండీఏ అధికారులు కావాలని అనుమతుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీసులు సైతం తమ వారిపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో గద్దర్ స్మృత వనాన్ని 50 ఎకరాల్లో ప్రభుత్వమే నిర్మించాలన్నారు. గద్దర్ పేరుతో కల్చరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ అధికారులు విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే వరకు నిరాహార దీక్షను ఆపేది లేదని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని భరింత ఉధృతం చేస్తామని కౌన్సిలర్ భరత్ హెచ్చరించారు.

# వీగిన అవిశ్వాస తీర్మానం

**ప్రకటించిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**



**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పై అసమ్మతి వర్గం పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ పై అసమ్మతి వర్గం అందించిన దరఖాస్తు మేరకు సెక్షన్ 37 మున్సిపల్ యాక్ట్ ద్వారా ఇచ్చిన నోటీస్ ప్రకారం శనివారం సూర్యాపేట మున్సిపాలిటీ నందు అవిశ్వాస తీర్మానం చేపట్టామన్నారు. చైర్మన్ పై ఉదయం 11.00 గంటలకు, వైస్ చైర్మన్ పై మధ్యాహ్నం 1:00 గంటకు అవిశ్వాస ఓటింగ్ చేపట్టగా ఇరువర్గాల సభ్యులు ఎవ్వరూ హాజరు కాకపోవడంతో మరో దఫా చైర్మన్ పై అవిశ్వాసానికి మధ్యాహ్నం 3.00 గంటలకు , వైస్ చైర్మన్ పై అవిశ్వాసానికి సాయంత్రం 4.00 గంటలకు అవకాశం ఇచ్చామని అయినప్పటికి సభ్యులు హాజరు కాలేదని తెలుపుతూ 1965 యాక్ట్ సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ద్వారా అవిశ్వాసం నెగ్గ లేదని కలెక్టర్ వెల్లడించారు. చైర్మన్, వైస్ చైర్మన్ అవిశ్వాస తీర్మానం పై మున్సిపల్ యాక్ట్ ప్రకారం అర్ధ గంట సమయం కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రేవేన్యు ఏ. వెంకట్ రెడ్డి, ఆర్.డి.ఓ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్విజ్ పోటీలో ప్రతిభ చూపిన ప్రజ్ఞ విద్యార్థులు

**మునగాల, విశాలభారతి:** గ్రంథాలయం శాఖలో 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు మునగాల గ్రామంలో గల ప్రజ్ఞ స్కూల్, జిల్లా ఉన్నత పాఠశాల, ది మునగాల పబ్లిక్ స్కూల్, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణ గూడెం నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా జిల్లేపల్లి మహేష్, గండు సతీష్, గోపాల్ రెడ్డి, ఈశ్వర్, పవన్ హ్యవహరించరు. ఈ పోటీలలో మొదటి బహుమతి ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు, రెండో బహుమతి ది మునగాల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి దేవబతిని లలితాదేవి మాట్లాడుతూ క్విజ్ పోటీలు విద్యార్థుల్లోని జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జయలక్ష్మి, సతీష్, బాబురావు, అంబేద్కర్, మురళీమోహన్, పాఠకులు మోహన్, చైతన్య, మల్లికార్జున్, మురళి, రాకేష్, నవీన్, సిబ్బంది అనంతల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని విజయవంతం చేయండి

**మండవ నాగమణి**



**నడిగూడెం, విశాలభారతి:** ఫిబ్రవరి 5, 6 తేదీలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 50% బీసీ రిజర్వేషన్ల సాధనకై ఢిల్లీలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి కోరారు. శనివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు బీసీల అభివృద్ధికి కేటాయించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని పలు డిమాండ్ల సాధన కొరకు ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు.

# మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నేత తుప్పర రవి



**విశాలభారతి,కొత్తూరు:** కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన కాంట శ్రీను మెదడులో రక్తం గడ్డ కట్టి హైదరాబాద్ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శ్రీనుకు మున్సిపాలిటీ బిఆర్ఎస్ యువ నాయకుడు తుప్పర రవి చికిత్స నిమిత్తం 50,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించి రక్షణ ఆర్థిక సహాయం కింద 25000 కుటుంబ సభ్యులకు అందజేశారు. శ్రీను కుటుంబ సభ్యులు రవీందర్ కు ధన్యవాదలు తెలిపారు.



# మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించాలి

- వీసీ, రిజిస్ట్రార్ రాజీనామా చేయాలి
- ఓయూ విద్యార్థి సంఘాలు.

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓయూ పరిధిలోని సికింద్రాబాద్ పీజీ కళాశాల లేడీస్ హాస్టల్ లో శుక్రవారం రాత్రి ప్రవేశించిన అగాంతకులని కఠినంగా శిక్షించాలని ఓయూ విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు వహిస్తూ వీసీ, రిజిస్ట్రార్ లు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వీసీ, రిజిస్ట్రార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గతంలో పలుమార్లు మహిళా విద్యార్థులకు భద్రత కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలో మళ్లీ మళ్లీ పునరావృత్తమవుతున్నాయని అన్నారు. దానికి సాక్ష్యమే ఇటీవల ఓయూలోని పరిశోధక విద్యార్థుల లేడీస్ హాస్టల్ లో కూడా ఈ మధ్య కాలంలో ఒక అగాంతకుడు చొరబడ్డాడు అని గుర్తు చేశారు. ఇకనైనా మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించాలని లేకపోతే మహిళా విద్యార్థులను కలుపుకొని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. అంతేకాకుండా తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అదేవిధంగా మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఓయూ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# లింగయ్యకి నివాళులు

**నార్కెట్‌పల్లి, విశాలభారతి:** అమ్మనబోల్ గ్రామానికి చెందిన బోడ లింగయ్య అనారోగ్యంతో మరణించారు .విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు.



# సదస్సును జయప్రదం చేయండి

**నడిగూడెం, విశాలభారతి:** ఈ నెల 29 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని టి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారు గురవయ్య అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణపై జరిగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.వచ్చే పార్లమెంట్ సమావేశంలోనే ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశానికి మాదిగ మేధావులు, ప్రొఫెసర్లు ఏబిసిడి వర్గీకరణ మద్దతు ఇచ్చే ప్రజా సంఘాలు నాయకులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటున్నారని తెలిపారు.



**ప్రొ. కోదండరాం ఎంఎల్ సిగా నియామకం అయిన సందర్భంగా శనివారం నివాసంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. ఆర్.లింబాద్రి ఓయూ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్, పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ రాథోడ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రొ.గోపాల్ రెడ్డి, లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.**




# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**విశాలభారతి, కొత్తూరు:** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి వెంటనే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. శనివారం నందిగామ మండల కేంద్రంలోఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయా గ్రామ పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజా ప్రతినిధులను అడిగి తేలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఆయిన తరువాత మొదటి సారి సర్వ సభ సమావేశం కావడంతో ఎమ్మెల్యే ను ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కొమ్ము కృష్ణ, ఎంపీడీఓ బాల్ రెడ్డి, తహసీల్దార్ అయ్యప్ప మంజుల, తులసిరాం నాయక్ , రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీ సంఘము జడ్పీ వైస్ చైర్మన్ ఈటా గణేష్, ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, సర్పంచ్ లు జేకే నర్సింహా, రంజిత్, వీరేందర్ గౌడ్, పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నుండి రూ.2లక్షల ఎల్ఓసి మంజూరు


CHIEF MINISTER'S OFFICE

**బాల్కొండ, విశాల భారతి:** వెన్నుపూస చికిత్స కోసం ఎల్ఓసి కాపీని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మంజూరు చేయించారు. బాల్కొండ నియోజకవర్గం మెండోర మండలం కోడిచెర్ల గ్రామానికి చెందిన చరణ్ రాజ్ కీ వెన్నుపూస చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసి కాపీని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సహాయం చేసిన మానాల మోహన్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం,
28.01.2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# గేమ్ ఆన్ రియలిస్టిక్ గా ఉంటుంది

: డైరెక్టర్ దయానంద్

కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి నిర్మించిన చిత్రం గేమ్ ఆన్. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈ చిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు దయానంద్ చెప్పిన విశేషాలు. "స్కూల్ డేస్ నుంచి సినిమాలపై ఇంట్రెస్ట్ ఉండేది. హ్యాపీ డేస్ సినిమా చూశాక అది మరింత ఎక్కువైంది. ఏం మాయ చేసావే సినిమా చూశాక మేకింగ్ నాచురల్ గా చేయొచ్చు అనిపించింది. పూరి జగన్నాథ్ గారి స్పూర్తితో డైరెక్టర్ రావాలనుకున్నా. అక్కడ నుంచి షార్ట్ ఫిలిమ్స్ కొన్ని చిత్రీకరించాను. తర్వాత అన్నపూర్ణ ఫిలిం స్కూల్లో ఆరు నెలలుకోర్స్ చేశాను. అక్కడే ప్రొడక్షన్, సౌండింగ్ గురించి నేర్చుకున్నాను. కొంతమంది రైటర్స్ తో ట్రావెల్ చేశాక మంచి కథ రాయాలనిపించింది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలా కాకుండా.. అన్నీ ఉంటూనే డిఫరెంట్ గా ఉండాలనుకున్నా. మొదటి చిత్రంతోనే నా మార్క్ ఉండేలా ప్రయత్నించాను. చచ్చిపోదాం అనుకునే వ్యక్తి జీవితంలోకి ఒక గేమ్ ప్రవేశిస్తే అతని జీవితం ఎలా మారింది అనేది సినిమాటిక్ గా చూపించాం. ఒక్కొక్క టాస్క్ దాటుకుంటూ ముందుకు వెళ్తాడు. ఇలాంటి టాస్క్ లు తొమ్మిది ఉంటాయి. సెకండాఫ్ లో వచ్చే టాస్క్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక ట్రోమాలోకి వెళ్ళిపోయిన వ్యక్తికి ఈ గేమ్ ఏ విధంగా హెల్ప్ చేసిందనేది మెయిన్ కాన్సెప్ట్. రా అండ్ రస్టిక్ గా ఉంటుంది. యూత్ ను ఎట్రాక్ట్ చేస్తూనే ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా చాలా ఉంటాయి. వాటిని టీజర్, ట్రైలర్ లో రివీల్ చేయలేదు. మధుబాల గారి క్యారెక్టర్ చాలా కొత్తగా, ఐకానిక్ గా ఉంటుంది. ఆదిత్యామీనన్ గారిది చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఇందులో సైకలాజికల్ డాక్టర్ గా ఆయన నటించారు. ఆయన యాక్టింగ్ లో చాలా షేడ్స్ కనిపిస్తాయి. శుభలేఖ సుధాకర్ గారు మరో ఇంపార్టెంట్ రోల్ చేశారు. వీరంతా సినిమాకు చాలా ప్లస్ అయ్యారు. నేహా సోలంకి పాత్ర చాలా మాసీగా ఉంటుంది. ఆమె క్యారెక్టర్ లో చాలా సర్ప్రైజ్లు ఉంటాయి. సెకండ్ హీరోలా ఆమె పాత్ర ఉంటుంది. నిర్మాత రవి కస్తూరి గారికి స్క్రిప్ట్ నచ్చి నాకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. క్రియేటివ్ పరంగా ఆయన నాకు చాలా సపోర్ట్ చేశారు. ఫస్ట్ షెడ్యూల్ అయ్యాక మాలో కాన్ఫిడెంట్ పెరిగింది. దీంతో సెకండ్ షెడ్యూల్ నుంచి బడ్జెట్ పెంచి ఇంకా బాగా తీయాలనుకున్నాం. చాలా రియలిస్టిక్ గా సినిమా సాగుతుంది. ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా ఇది. తక్కువ థియేటర్లో విడుదలైనా నెమ్మదిగా థియేటర్లు పెరిగే అవకాశం ఉంటుందని నమ్మకం ఉంది. ఇప్పటికే వేసిన కొన్ని ప్రివ్యూ లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఎక్కడ బోర్ కొట్టకుండా ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడొచ్చు.


# అనసూయ హై గ్లామర్ జోష్



తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని స్థానం సంపాదించుకుంది యాంకర్ కమ్ యాక్ట్రెస్ అనసూయ. టీవీ నటిగా అదరగొట్టి.. సినిమాల్లో కూడా సత్తా చాటుతోంది. ఓవైపు, వెండితెరపై అలరిస్తూనే.. సోషల్ మీడియాలోనూ సందడి చేస్తోంది ఈ అమ్మడు. మోడ్రన్ అండ్ శారీ ఫొటో షూట్స్ షేర్ చేస్తూ కుర్రకారుకు మైకం తెప్పిస్తోంది. సోషల్ మీడియాలో తన సింగిల్ పిక్స్ తో పాటు ఫ్యామిలీ ఫొటోలను షేర్ చేస్తుంటుంది అనసూయ. ఈసారి తన భర్త సుశాంక్ తీసిన అన్ ఫిల్టర్ పిక్స్ ను షేర్ చేసింది. బీచ్ సమీపంలోని ఓ రిసార్ట్ రూమ్ విండో దగ్గర కాఫీ తాగుతున్నట్లు ఫొటోలను పోస్ట్ చేసింది. సంతోషకరమైన ఆలోచనలతో పాటు కాఫీతో తాను ఇన్స్పైర్ అయ్యానంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫొటోల్లో అనసూయ చాలా గ్లామరస్ గా కనిపిస్తోంది. బ్లూ కలర్ నైట్ వేర్ లో అందాలు ఆరబోస్తోంది. కుర్రకారు మతులు పోగుడుతుంటోంది. చిరునవ్వుతో అట్రాక్ట్ చేస్తోంది. జబర్దస్త్ బ్యూటీ సో అవ్సమ్ అంటూ ఫ్యాన్స్ కొనియాడుతున్నారు. అనసూయ ఫొటోలకు లైకుల వర్షం కురిపిస్తున్నారు. కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. అప్పుడెప్పుడో 18 ఏళ్ల కింద వచ్చిన ఎన్టీఆర్ నాగ సినిమా సమయంలోనే స్క్రీన్ పై కనిపించింది అనసూయ. ఆ తర్వాత కొన్నేళ్లకు న్యూస్ ప్రజెంటర్ గా మారి జబర్దస్త్ యాంకర్ గా అందరికీ కనెక్ట్ అయింది. ఈ షోతో అనసూయకు సూపర్ పాపులారిటీ దక్కింది. మెల్లగా వెండితెర వైపు పయనం మొదలుపెట్టి టీవీ షోస్ కు గుడ్ బై చెప్పేసిందీ అనసూయ. ప్రస్తుతం అనసూయ చేతిలో అనేక సినిమాలున్నాయి. అల్లు అర్జున్ పుష్ప- 2 సినిమాలో నటిస్తోంది. దీంతో పాటు పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తోంది. ఈ జబర్దస్త్ భామ కాల్ షీట్స్ కోసం దర్శకనిర్మాతలు క్యూ కడుతున్నారు. గతేడాది ఆమె నటించిన ఐదు సినిమాలు.. థియేటర్లలోకి వచ్చాయి. ఫ్లాష్ బ్యాక్ తో పాటు మరికొన్ని తమిళ సినిమాలకు అనసూయ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలా ఈ బ్యూటీ వరుస సినిమాలతో బిజీ బిజీగా గడుపుతోంది.

# ఫిబ్రవరి 15న 'భ్రమయుగం'

'భ్రమయుగం' ఫిబ్రవరి 15, 2024న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉందని తెలియజేయడం పట్ల నైట్ షిఫ్ట్ స్టూడియోస్ సంతోషంగా ఉంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. చిత్ర మలయాళ వెర్షన్ ఓవర్సీస్ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ "ట్రూత్ గ్లోబల్ ఫిల్మ్స్" కాగా, చిత్ర కేరళ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ మిస్టర్ ఆంటో జోసెఫ్ యొక్క "AAN మెగా మీడియా". నైట్ షిఫ్ట్ స్టూడియోస్ జనవరి 26, 2024న అన్ని స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో విడుదల చేసిన సౌండ్‌ట్రాక్‌తో చలనచిత్ర మార్కెటింగ్ ప్రచారాన్ని చురుకుగా ప్రారంభించింది.





# 'ఈగల్' నుంచి 'ఈగల్స్ ఆన్ హిస్ వే'

మాస్ మహారాజా రవితేజ, కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లో భారీ అంచనాలున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్' రిలీజ్ డేట్ సమీపిస్తోంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 9న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. మ్యూజికల్ ప్రమోషన్‌లలో భాగంగా, రవితేజ పుట్టినరోజు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేకర్స్ రాకింగ్ నంబర్ 'ఈగల్స్ ఆన్ హిస్ వే' ను విడుదల చేశారు దావ్‌జాంద్ స్కోర్ చేసిన పాట రవితేజ పోషించిన సహదేవ్ అకా ఈగల్ పాత్ర యొక్క వైల్డ్ నేచర్ ని తెలియజేస్తుంది. ఈ ఎలక్ట్రిఫైయింగ్ ట్రాక్‌లో ఇంగ్లీష్ లిరిక్స్ రాసిన జార్జినా మాథ్యూ, స్వయంగా వోకల్స్ ని కూడా అందించారు. ఈ థీమ్ నంబర్ ఈగిల్‌కి తగిన ఎలివేషన్‌లను ఇచ్చింది. విజువల్స్ రవితేజ ని కిల్లర్ అవతార్ లో చూపిస్తున్నాయి. ఒరిజినల్ విజువల్స్‌తో సినిమాలో ఈ పాటను చూసినప్పుడు ఇంపాక్ట్ మరింత ఎక్కువగా ఉంటుంది.



# హను-మాన్ అద్భుత విజయం ప్రేక్షకులందరిది

: గ్రాటిట్యూడ్ మీట్ లో హను-మాన్ టీం

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. యంగ్ హీరో తేజ సజ్జ కథానాయకుడిగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించి, సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాటిట్యూడ్ మీట్ ని నిర్వహించింది. గ్రాటిట్యూడ్ మీట్ లో డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా నన్ను ప్రోత్సహించిన అమ్మానాన్నలకు కృతజ్ఞతలు. నిరంజన్ గారు లాంటి నిర్మాత దొరకడం మా అదృష్టం. చాలా గ్రాండ్ గా అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లడాని సపోర్ట్ చేశారు. నేను తేజ చాలా కాలంగా ప్రయాణిస్తున్నాం. తేజ చాలా మంచి యాక్టర్. చాలా కష్టపడి ఈ సినిమా కోసం పని చేశాడు. తను చాలా పరిణతి గల వ్యక్తి. ఈ సినిమాకి తేజ పర్ఫెక్ట్ యాప్ట్ ని విడుదలకు ముందు చెప్పాను. అయోధ్యతో పాటు మిగతా ఆలయాలకు కూడా ఇవ్వడానికి ఆయన సిద్ధంగా వున్నారు. ఈ సినిమా నుంచి వస్తున్న లాభాలు దేవులవారికి, సినిమాలు తీయడానికే ఖర్చుపెడతాం. హనుమాన్ ఇంకా చాలా రోజులు ఆడుతుంది. ఈ సినిమాలో పని చేసిన 24 విభాగాల వారికీ పేరుపేరునా ధన్యవాదాలు. మాకు ఎంతగానో ప్రోత్సహించిన మీడియాకు ధన్యవాదాలు. ఈ సినిమా విజయానికి కారణమైన అందరికీ ధన్యవాదాలు. సినిమాని వెన్నుముకలా నడిపించిన హనుమంతుల వారికీ రాముల వారికి ప్రేక్షకులకు ఈ విజయాన్ని ఆపాదిస్తున్నాను. మీ అందరి ఋణం జై హనుమాన్ తో తీర్చుకోబోతున్నాను, జై హనుమాన్ .. హను మాన్ కి వందరెట్లు ఉండబోతుంది. ఇంటర్ నేషనల్ సినిమా చేయడానికి ప్రయత్నిస్తున్నాం. వీలైనంత త్వరగా ఆ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తాం. ఫ్యామిలీ ఆడియన్స్ అంతా థియేటర్స్ కి వచ్చి చూసే సినిమాలే చాలా భాద్యతగా తీస్తాను. ఈ సినిమాకి వచ్చిన రెస్పాన్స్ చూసిన తర్వాత కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఇది నాపై ఇంకా భాద్యత పెంచింది. మంచి సినిమాలు తీసి పరిశ్రమ మేలుకు నా వంతు కృషి చేస్తాను. జై శ్రీరామ్.. జై హనుమాన్' అన్నారు. నిర్మాత నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. నేను, దర్శకుడు ప్రశాంత్ వర్మ ఏదైతే నమ్మి మూడేళ్ళుగా హార్డ్ వర్క్ చేశామో.. ప్రేక్షకులకు ఆదరణతో ఈ రోజు అది సాధించామని భావిస్తున్నాం. అమృత, వరలక్ష్మి.. మా టీం అందరికీ ధన్యవాదాలు. ఈ విజయం సమిష్టి కృషి. ఈ సినిమాకి తేజ పర్ఫెక్ట్ అని ఆడియన్స్ నిరూపించారు. తేజ లేకపోతే ఈ సినిమా లేదు. చాలా అంకిత భావంతో పని చేశారు. ప్రశాంత్ బలం తనకి తెలీదు. హనుమాన్ లో చూసింది కేవలం ఒక్క శాతమే. ఇంకా 99 శాతం బయటికి రావాలి. దాన్ని ఎచీవ్ చేస్తారని భావిస్తున్నాను. ఆయన విజన్ తెరపైకి తీసుకురావడానికి మొదటి వ్యక్తి నేను కావడం ఆనందంగా వుంది. తన విజన్ ని బౌండరీలు లేవు. అది ఈ రోజు ఆడియన్స్ ప్రూవ్ చేశారు. డిస్ట్రిబ్యుటర్స్ అందరికీ ధన్యవాదాలు. ఇంత పెద్ద విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు" తెలిపారు.



కేజీఎఫ్ రాఖీ భాయ్ యష్ సరసన `రన్ ఆంటోని`లో నటించిర రుక్షార్ ఆ తర్వాత `ఆకతాయి` అనే చిత్రంతో టాలీవుడ్ కి పరిచయం అయ్యింది. అటుపై నాని-మేర్లపాక గాంధీ కాంబినేషన్ లో కృష్ణార్జున యుద్ధం అనే చిత్రంలోనూ నాయికగా నటించింది. అల్లు శిరీష్ సరసన ఏబీసీడీ చిత్రంలో నటించినా ఏదీ కలిసి రాలేదు. ఇటీవలే విడుదలైన `నా సామి రంగ` సంక్రాంతి పందెంలో రుక్షార్ కి మంచి విజయాన్ని ఇచ్చింది. నాగార్జున, అల్లరి నరేష్ లాంటి స్టార్లు నటించిన ఈ చిత్రంలో రాజ్ తరుణ్ సరసన ఈ భామ నటించింది. తనదైన అందం అభినయంతో రుక్షార్ కుర్రకారు గుండెల్ని టచ్ చేసింది. రుక్షర్ కి తన నవ్వు కూడా పెద్ద ప్లస్. ప్రస్తుతం టాలీవుడ్ లో పలు చిత్రాలకు రుక్షార్ పేరు పరిశీలనలో ఉందని తెలిసింది. ఇంతలోనే ఈ భామ వరుస ఫోటోషూట్లతో కుర్రాళ్ల గుండెల్లో గుబులు రేపుతోంది. తాజాగా రుక్షార్ షేర్ చేసిన హాటెస్ట్ ఫోటోషూట్ మతులు చెడగొడుతోంది.



# 'ధీర' ట్రైలర్

వలయం, గ్యాంగ్‌స్టర్ గంగరాజు వంటి సినిమాలతో మాస్ హీరోగా లక్ష్ చదలవాడ అందరినీ ఆకట్టుకున్నారు. ఇక ఇప్పుడు మరో మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ 'ధీర'తో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఈ మూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర బ్యానర్ మీద పద్మావతి చదలవాడ నిర్మిస్తున్నారు. విక్రాంత్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ మీద అందరిలోనూ అంచనాలు ఏర్పడ్డాయి. ధీర గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్లు విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లోని విజువల్స్, డైలాగ్స్, హీరోకి ఇచ్చిన ఎలివేషన్స్, లవ్ యాక్షన్ ఇలా అన్ని అంశాలు హైలెట్ అవుతున్నాయి. 'ఈ మనిషి బ్రెయిన్ ఉంది చూడు అది వెరీ డేంజరస్'.. అనే డైలాగ్స్‌తో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. 'రాజ్ గురుని మన అటాక్ నుంచి కాపాడాలంటే.. రథం నడిపే కృష్ణుడితో పాటు.. యుద్ధం చేసే రాముడు రావాలి.. ఎవడైనా ఉంటాడా?' అనే డైలాగ్‌తో హీరో ఇంట్రడక్షన్ ఇవ్వడం అదిరిపోయింది. వాడి పేరు రణధీర్.. 6'2 ఉంటాడు.. అని హీరోని చూపించిన తీరు ఆకట్టుకుంటుంది.

# బాబీ డియోల్ బర్త్ డే స్పెషల్ 'కంగువ' క్యారెక్టర్ లుక్



నేషనల్ అవార్డ్ విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ సినిమాను భారీ నిర్మాణ విలువలతో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి. దిశా పటానీ హీరోయిన్ గా నటిస్తోంది. చారిత్రక నేపథ్యంతో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ శివ రూపొందిస్తున్నారు. పాన్ వరల్డ్ మూవీగా మొత్తం పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ఉధిరన్ అనే పవర్ ఫుల్ రోల్ లో నటిస్తున్నారు బాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ బాబీ డియోల్. ఇవాళ బాబీ డియోల్ బర్త్ డే సందర్భంగా 'కంగువ' సినిమా నుంచి ఆయన క్యారెక్టర్ ఉధిరన్ లుక్ రిలీజ్ చేశారు. 'రూత్ లెస్, పవర్ ఫుల్, అన్ ఫర్ గెటబుల్ ..' అంటూ ఉధిరన్ క్యారెక్టర్ ను పరిచయం చేస్తూ బాబీ డియోల్ కు బర్త్ డే విశెస్ చెప్పారు మేకర్స్. ఈ పోస్టర్ లో బాబీ డియోల్ ఉధిరన్ గా యూనిక్ మేకోవర్ లో కనిపిస్తున్నారు. యుద్ధానికి సిద్ధమవుతున్న ఉధిరన్ కు ఆయన వర్గం ప్రజలంతా తమ మద్దతు తెలుపుతున్నట్లు ఈ పోస్టర్ లో కనిపిస్తోంది. విజువల్ వండర్ గా ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు 'కంగువ' త్వరలోనే థియేటర్స్ లోకి రాబోతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.